




మొదటి బహుమతి ముగ్గు ఇన్‌సెట్లో విజేత గౌతమి



కర్నూలులో ముగ్గులను పరిశీలిస్తున్న న్యాయ నిర్ణేతలు



కర్నూలులో ముగ్గు వేస్తున్న మహిళ



రంగవల్లుల జాతర

- కర్నూలు, ఆదోనిలో పోటాపోటీగా సాగిన ముత్యాల ముగ్గుల పోటీలు
- భారీగా తరలివచ్చిన నారీలోకం

కర్నూలు కల్చరల్/ ఆదోని, జనవరి 5 (ఆంధ్రజ్యోతి)

పుడమి తల్లికి మహిళలు ముగ్గులతో ముత్యాల హారాలు వేశారు...ధవళ కాంతుల తారలను నేలకు దించుతూ, ఇంద్రధనుస్సులోని సప్తవర్ణాలను ఇలకు తిలకంగా దిద్దారు. సంక్రాంతి లక్ష్మికి సుస్వాగతం పలుకుతూ... రంగవల్లికల సొబగులతో నేత్రానందభరితుల్ని చేశారు. మహిళలు ఎంతో శ్రమించి, ఓర్పుతో సృజనాత్మకత భావాలు వెల్లివిరిసేలా, తమలోని కళాత్మక నైపుణ్యాలను వెలికితీస్తూ వేసిన ముగ్గులన్నీ వేటికవే పోటీగా నిలిచాయి. రంగు రంగుల ముత్యాల ముగ్గులను వేసేందుకు మహిళలు పోటీ పడ్డారు. ఆంధ్రజ్యోతి- ఏబీఎన్ నిర్వహిస్తున్న సంతూర్ ముత్యాల ముగ్గుల పోటీలు... గార్డెనింగ్ పార్టనర్ క్రాఫ్టవారి పర్‌ఫెక్ట్.. ఫ్యాషన్ పార్టనర్ డిగ్‌సెల్ వారి సెల్సియా (ట్రెండీ మహిళల ఇన్నర్‌వేర్) ఆధ్వర్యంలో ఆదివారం ముగ్గుల పోటీలను ఘనంగా నిర్వాహించారు.

వివరాలు 7వ పేజీలో







మాట్లాడుతున్న టీజీ వెంకటేశ్, ఎమ్మెల్యే గౌరు చరిత, డీఆర్వో వెంకట నారాయణమ్మ, సమాచార శాఖ డీడీ జయమ్మ









కర్నూలులో ముగ్గులు వేస్తున్న మహిళలు







కర్నూలులో బహుమతులు అందజేస్తున్న రాజ్యసభ మాజీ సభ్యుడు టీజీ వెంకటేశ్, ఎమ్మెల్యే గౌరు చరిత



కర్నూలులో బహుమతుల ప్రదానోత్సవంలో మహిళలు



ముగ్గులు వేయడానికి వస్తున్న మహిళలు



ఆదోనిలో ముగ్గుల పోటీల్లో పాల్గొన్న మహిళలు



కర్నూలులో ముగ్గుల పోటీలకు వచ్చిన మహిళలు

శ్రీమఠంలో భక్తుల రద్దీ

మంత్రాలయం, జనవరి 5(ఆంధ్రజ్యోతి): మంత్రాలయం రాఘవేంద్ర స్వామి దర్శనార్థం భక్తులు పోటెత్తారు. ఆదివారం సెలవు దినం కావటంతో దక్షిణాది రాష్ట్రాల నుంచి వేలాది మంది భక్తులు తరలివచ్చారు. దీంతో మఠం ప్రాంగాణం భక్తులతో కిక్కిరిసింది. అన్నపూర్ణ భోజనశాల, మహాముఖద్వారం, మధ్వమార్గ్ కారిడార్, ప్రధాన రహహదారులు, రాఘవేంద్ర సర్కిల్, నదితీరం భక్తులతో కోలాహలంగా మారింది. తుంగభద్ర నదిలో పుణ్యస్నానాలు ఆచరించి గ్రామదేవత మంచాలమ్మను దర్శించుకొని రాఘవేంద్ర స్వామి మూల బృందావనానికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. స్వామి వారి దర్శన క్యూలైన్లు, పరిమళ ప్రసాదం కేంద్రాలు భక్తులతో సందడిగా మారాయి.

భక్తులతో కిటకిటలాడుతున్న మంత్రాలయం మంఠం ప్రాంగణం



ధాన్యం కొనుగోలుకు ఏర్పాట్లు ముమ్మరం

కర్నూలు అగ్రికల్చర్, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి కర్నూలు జిల్లాలో వరి పంట సాగు దాదాపు లక్ష హెక్టార్లలో జరుగుతోంది. అయితే ఎకరాకు ఖర్చు రూ.60వేల నుంచి రూ.80వేల దాకా పెరిగి రైతులు కష్టాల పాలవుతున్నారు. మిల్లర్లు రకరకాల కారణాలు చూపుతూ తక్కువ ధరకే ధాన్యాన్ని లాక్కుంటుండటంతో రైతులకు కనీసం గిట్టుబాటు ధర కూడా అందడం లేదు. ఉమ్మడి కర్నూలు జిల్లాలో 15 మార్కెట్ కమిటీ యార్డులున్నా ఇప్పటి దాకా ఏ మార్కెట్ కమిటీ యార్డులోనూ ధాన్యం క్రయవిక్రయాలు జరగడం లేదు. దీంతో రైతులకు మిల్లర్లే దిక్కయ్యారు. రైతులు పంట చేతికొచ్చిన తర్వాత మిల్లులకు ధాన్యాన్ని తీసుకెళ్లి మిల్లర్లు చెప్పిన ధరకే అమ్మాల్సిన పరిస్థితి నెలకొంది. మార్కెట్ కమిటీలకు మిల్లర్లు సెస్సుకు కూడా ఎగనామం పెడుతున్నారు. దాదాపు 70 శాతం ధాన్యం జీరోపైనే అమ్ముడుపోతుండటంతో పెద్ద ఎత్తున మార్కెట్ కమిటీలకు గండి పడుతోంది. ఎట్టకేలకు కర్నూలు మార్కెట్ కమిటీ యార్డులో ధాన్యం కొనుగోళ్లకు నిర్ణయం తీసుకోవడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కర్నూలు మార్కెట్ యార్డులోని మాధవాచారి యార్డులో ధాన్యం నిల్వలకు సరిపడ స్థలంతో పాటు ప్లాట్‌ఫారాలు కూడా సిద్దం చేశారు. సంక్రాంతి నాటికి ఈ యార్డును పూర్తి స్థాయిలో ధాన్యం కొనుగోళ్లకు సిద్ధం చేసేలా ప్రస్తుతం అవసరమైన ఏర్పాట్లు కమిటీ అధికారులు చకచకా చేస్తున్నారు. ఇప్పటిదాకా కర్నూలు మార్కెట్ యార్డులో రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా 13 రకాల పంట ఉత్పత్తుల విక్రయాలు నిర్వహిస్తున్నారు. తాజాగా సంక్రాంతికి ధాన్యం కొనుగోళ్లను కూడా చేపట్టేందుకు నిర్ణయం తీసుకోవడంతో ఇటు రైతులకు, అటు మార్కెట్ కమిటీకి పెద్ద ఎత్తున ఆదాయం చేకూరే అవకాశం ఉంది.



మాధవాచారి యార్డులో క్లీనింగ్ చేసిన దృశ్యం

సంక్రాంతి నాటికి ధాన్యం కొనుగోలుకు చర్యలు

ధాన్యం కొనుగోళ్లను కర్నూలు మార్కెట్ కమిటీ యార్డులో ప్రారంభించేందుకు నిర్ణయం తీసుకున్నాం. ఇప్పటికే మిల్లర్లతో చర్చలు చేపట్టాం. రైతులకు అవగాహన కల్పిస్తున్నాం. ధాన్యం కొనుగోళ్లు ప్రారంభమైతే రైతులకు గిట్టుబాటు ధర అందడంతో పాటు మార్కెట్ కమిటీకి సెస్సు ఆదాయం కూడా పెరుగుతుంది.

- జయలక్ష్మి, సెలక్షన్ గ్రేడ్ సెక్రటరీ

అన్నదాతకు ప్రత్యేక గుర్తింపు కార్డు

అనర్హులను అరికట్టడానికి ప్రభుత్వం నిర్ణయం

కర్నూలు అగ్రికల్చర్, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): రైతులకు ప్రభుత్వం ప్రత్యేక గుర్తింపు కార్డును జారీ చేసేందుకు నిర్ణయించింది. ఈ గుర్తింపు కార్డు ఆధారంగానే ఇకపై ప్రభుత్వం అమలు చేయనున్న పథకాలు అందించేందుకు అధికారులు చర్యలు తీసుకోనున్నారు. గతంలో ఎటువంటి పొలాలు లేకున్నా బోగస్ కార్డులతో ప్రభుత్వ ప్రయోజనాలను అందుకుంటున్నట్లు ప్రభుత్వానికి ఫిర్యాదులు వెలువెత్తాయి. ఈ పరిస్థితిని నివారించేందు కోసం అర్హులైన రైతులకే ప్రయోజనాలు అందించేందు కోసం ప్రభుత్వం ప్రతి రైతుకు ప్రత్యేక గుర్తింపు కార్డును అందించే కార్యక్రమాన్ని గత నెల 20 నుంచి మొదలు పెట్టింది. కేంద్ర ప్రభుత్వం ఈ విధానాన్ని అమలు చేయాలని ఆయా రాష్ట్ర ప్రభుత్వాలకు డిసెంబరులోనే మొదటి వారంలోనే ఉత్తర్వులు జారీ చేసినట్లు వ్యవసాయ శాఖ అధికార వర్గాలు తెలిపాయి. ఉమ్మడి కర్నూలు జిల్లాలో దాదాపు 6 లక్షల మంది రైతులు పంటలు సాగు చేస్తున్నారు. దాదాపు 24 లక్షల ఎకరాల్లో వివిధ రకాల పంట ఉత్పత్తులను రైతులు సాగు చేస్తున్నారు. రైతు సేవా కేంద్రాలు గ్రామ రెవెన్యూ శాఖ ద్వారా ప్రత్యేక గుర్తింపు కార్డు నమోదు ప్రక్రియ చేపట్టి నెంబరును కేటాయిస్తారు.



ఉపయోగాలు ఇవే:

- ప్రతి రైతుకు ఒక గుర్తింపు నెంబరు జారీ చేస్తారు. దీని వల్ల ప్రభుత్వ పథకాలు, రాయితీలు ఎటువంటి అక్రమాలకు తావు లేకుండా అందించే వీలు కలుగుతుంది.
- సహకార సంఘాల నుంచి ఎరువులు, పురుగు మందులు, విత్తనాలు కొనుగోలు చేయాలన్నా, పంటను విక్రయించాలన్నా ఈ నెంబరే ఇకపై వినియోగించడం జరుగుతుంది.
- నకిలీ రైతుల బెడద ఉండదు.
- వాస్తవంగా పంటలు సాగు చేసే రైతులకు ప్రభుత్వ ప్రయోజనాలు అందుతాయి.
- దీంతో పాటు పంట నష్టపోయిన సమయంలో రాయితీ, భీమా సౌకర్యాలు సులభతరంగా సంబంధిత రైతులకు అందించబడుతాయి.

అవగాహన కల్పిస్తున్నాం: వరలక్ష్మి, జేడీ:

గత నెల 20 నుంచి రైతులకు ప్రత్యేక గుర్తింపు కార్డు జారీ కార్యక్రమాన్ని చేపట్టాల్సి ఉంది. అయితే.. కేంద్ర ప్రభుత్వం నుంచి మార్గదర్శకాలు రాలేదు. జనవరి 20 నాటికి ఈ ప్రక్రియను చేపట్టాలన్నారు. మార్గదర్శకాలు వచ్చిన వెంటన రైతులందరికీ ప్రత్యేక గుర్తింపు కార్డును జారీ చేస్తాం.




మోగిన శంఖం


కదంతొక్కిన హైందవ సోదరులు.. కాషాయమయమైన కేసరపల్లి

భారతీయ సంస్కృతి, సంప్రదాయం, సనాతన ధర్మం, ఆధ్యాత్మికతను భవిష్యత్ తరాలకు చాటిచెప్పే ఉద్దేశంతో విశ్వ హిందూ పరిషత్ ఆధ్వర్యంలో కృష్ణాజిల్లాలోని గన్నవరం మండలం కేసరపల్లిలో ఆదివారం హైందవ శంఖారావం భారీ బహిరంగ సభ నిర్వహించారు. రాష్ట్ర నలుమూలల నుంచి హిందువులు పెద్ద ఎత్తున తరలి రావడంతో సభా ప్రాంగణం కిక్కిరిసిపోయింది. దేశవ్యాప్తంగా కీర్తి గడించిన ఎందరో హైందవ నేతలు తమ ప్రసంగాల్లో హిందూధర్మం గొప్పతనాన్ని చాటిచెప్పారు. వివిధ ప్రాంతాల నుంచి హైందవ సోదరులు ర్యాలీలుగా తరలివచ్చారు. - విజయవాడ, ఆంధ్రజ్యోతి

సభా ప్రాంగణానికి వెళ్తున్న హిందువులు







సభలో ప్రసంగిస్తున్న గణపతి సచ్చిదానంద స్వామి, గోవింద్ దేవ్ గిరిజీ మహరాజ్, స్వామి కమలానంద, స్వామి వరదానంద

హిందూ సోదరులతో కిక్కిరిసిన కేసరపల్లిలోని సభా ప్రాంగణం



రంగవల్లుల జాతర

- పోటీపోటీగా సాగిన ముత్యాల ముగ్గుల పోటీలు
- భారీగా తరలివచ్చిన నారీలోకం



స్పాన్సర్స్ కంపెనీల లోగో ముగ్గులను పరిశీలిస్తున్న అతిథులు



కర్నూలులో ముగ్గులు వేస్తున్న మహిళలు

కర్నూలు కల్చరల్, జనవరి 5(ఆంధ్రజ్యోతి): ఆంధ్రజ్యోతి- ఏబీఎన్ నిర్వహిస్తున్న సంతూర్ ముత్యాల ముగ్గుల పోటీలు... గార్డెనింగ్ పార్టనర్ క్రాఫ్ట్‌వారి పర్‌ఫెక్ట్.. ఫ్యాషన్ పార్టనర్ డిగ్‌సెల్ వారి సెల్సియా (ట్రెండీ మహిళల ఇన్నర్‌వేర్) ఆధ్వర్యంలో కర్నూలు నగరంలో ముగ్గుల పోటీల నిర్వహించారు. స్థానిక స్పాన్సర్లుగా టీజీవీ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ చైర్మన్, రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేశ్, ఆయన తనయుడు, రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ సహకారంతో, మాంటిస్సోరి విద్యాసంస్థల డైరెక్టర్ కేఎస్‌వీ రాజశేఖర్ సౌజన్యంతో ఆదివారం ఉదయం నగరంలోని ఎ.క్యాంపు మాంటిస్సోరి హైస్కూల్ క్రీడా మైదానంలో ఏర్పాటు చేసిన ముగ్గుల పోటీలకు అనూహ్య స్పందన లభించింది. 307 మంది మహిళలు తీర్చిదిద్దిన ముగ్గులన్నీ ఇలను ముద్దాడుతున్న హరివిల్లుగా రూపుదిద్దుకుంది. తెల్లటి ముగ్గులు మధ్య మెరిసే గొబ్బెమ్మలు, వాటికి అలంకరించిన బంతిపూల సోయగాలు, గాలిపటాల రెపరెపలు, పల్లెపడుచుల ఆటలు, హరిదాసులు, గంగిరెద్దుల ఆటగాళ్లు, సంక్రాంతి పొంగళ్లను రంగవల్లుల మధ్యే వీక్షించేలా చేశారు.

సంప్రదాయంలో ముగ్గులు ఒక భాగం

ముగ్గులు మన సంప్రదాయంలో ఒక భాగమని, సంక్రాంతి పండుగ వేళ ఈ ముగ్గుల పోటీలు నిర్వహించడం మంచి సందర్భం అని రాజ్యసభ మాజీ సభ్యుడు టీజీ వెంకటేశ్ అన్నారు. ముగ్గుల పోటీల విజేతలకు బహుమతుల ప్రదానోత్సవ సభకు ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మహిళలు వేసిన ముగ్గులను పరిశీలించి, ప్రశంసించారు. అనంతరం మాట్లాడుతూ అటు ప్రజా సమస్యలతో పాటు ప్రజల్లో భాగస్వామ్యం అయ్యేలా ఆంధ్రజ్యోతి-ఏబీఎన్ ఏటా ముగ్గుల పోటీలు నిర్వహిస్తూ, రాష్ట్రస్థాయిలో మహిళలను ప్రోత్సహించడం ప్రశంసనీమని అన్నారు. పోటీల్లో గెలుపు ఓటముల కన్నా, మహిళలను పోటీల్లో భాగస్వామ్యం అవడం సంతోషదాయకమని అన్నారు.

- రాజ్యసభ మాజీ సభ్యుడు టీజీ వెంకటేశ్

'మహిళలను ప్రోత్సహించడం అభినందనీయం'

ఆంధ్రజ్యోతి-ఏబీఎన్ ముగ్గుల పోటీలు నిర్వహించి మహిళలను ప్రోత్సహించడం అభినందనీయమని అతిథి పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత అన్నారు. ఆమె మాట్లాడుతూ మనకు ఎన్నో పండుగలు ఉన్నా సంక్రాంతి పెద్ద పండుగ అని, మూడురోజుల పాటూ జరిగే ఈ వేడుకలో ముగ్గులకు ఒక ప్రత్యేకత ఉంటుందని అన్నారు. ఒక పండుగ వాతావరణంలో మహిళలు పెద్ద సంఖ్యలో ముగ్గుల పోటీల్లో పాల్గొనడం సంతోషంగా ఉందని అన్నారు. డీఆర్వో వెంకటనారాయణమ్మ మాట్లాడుతూ మహిళలు వేసిన ముగ్గులన్నీ ఎంతో బావున్నాయని, అయితే బహుమతులు తమకు రాలేదన్న భావన కన్నా, పోటీల్లో పాల్గొన్నామనే సంతృప్తి ముఖ్యమని అన్నారు. సమాచార శాఖ ఉప సంచాలకులు జయమ్మ మాట్లాడుతూ సంస్కృతి సంప్రదాయాలను గౌరవించే విధంగా మహిళలకు ఆంధ్రజ్యోతి యాజమాన్యం ముగ్గుల పోటీలు ఏటా నిర్వహించడం ఎంతో స్ఫూర్తిదాయకమని అన్నారు. ముగ్గులు వేయడం ఒక కళఅని, అందులో సృజనాత్మకతతో వేయడం మహిళల ప్రత్యేకత అని అన్నారు. ఆంధ్రజ్యోతి-ఏబీఎన్ బ్రాంచ్ మేనేజర్ ఆకుల లక్ష్మణ్ మాట్లాడుతూ ఏటా నిర్వహిస్తున్న ఈ పోటీలకు మహిళలను నుంచీ గొప్ప ఆదరణ రావడం సంతోషమని, జిల్లా స్థాయిలో విజేతలు రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనాలని సూచించారు. కార్యక్రమంలో విశ్రాంత డీఎస్పీ మహబూబ్ బాషా, ఆంధ్రజ్యోతి ఎడిషన్ ఇన్‌చార్జి చల్లా నవీన్‌కుమార్ నాయుడు, బ్యూరో ఇన్‌చార్జి గోరంట్ల కొండప్ప, ఏబీఎన్ ప్రతినిధి సుంకన్న, నంద్యాల స్టాఫ్ రిపోర్టర్ గోపాలకృష్ణ, న్యాయ నిర్ణేతలు డాక్టర్ దండెబోయిన పార్వతీదేవి, టీవీ పద్మలత, సర్దార్ రాముడు తదితరులు పాల్గొన్నారు.

కర్నూలులో విజేతలు వీరే...

కర్నూలులో ముగ్గుల పోటీల్లో ప్రథమ నగదు బహుమతి రూ.6 వేలు ఆర్. గౌతమి, ద్వితీయ నగదు బహుమతి రూ.4 వేలు శరణ్య, తృతీయ నగదు బహుమతి రూ.3 వేలు ఎం. రేణుక గెలుపొందారు. వీరికి ముఖ్య అతిథులు టీజీ వెంకటేశ్, గౌరు చరితతోపాటూ ఆహ్వాన అతిథులు బహుమతులు ప్రదానం చేశారు. అలాగే ఉత్తమంగా నిలిచిన 7గురు తెలుగు మహేశ్వరి, చంద్రకళ, వాణిబాయి, వి. సుజాత, ఎం. శైలజ, పి. రాజేశ్వరి, శ్రీలక్ష్మికి కన్సొలేషన్ బహుమతులు అందజేశారు.

ఆదోనిలో..

ఆదోని/ఆదోని టౌన్/ఆదోని అగ్రికల్చర్(ఆంధ్రజ్యోతి) :కర్నూలు జిల్లా ఆదోని పట్టణంలోని మిల్టన్ గ్రామర్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ మైదానంలో ఆదివారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలకు ఎస్‌డీబీఎల్ పత్తి పరిశ్రమ అధినేత, ప్రముఖ్య పారిశ్రామికవేత్త బత్తిన లక్ష్మీనారాయణ, బత్తిన హనుమంతమ్మ కుటుంబ సభ్యులు స్పాన్సర్లుగా వ్యవహరించారు. ముఖ్య అతిథిగా ఆదోని డీఎస్పీ సోమన్న, అతిథులుగా బత్తిన లక్ష్మీనారాయణ, బత్తిన హనుమంతమ్మ, బత్తిన కుబేర్‌నాథ్, బత్తిన మల్లేశ్, మిల్టన్ గ్రామర్ హైస్కూల్ అధినేత రమేష్‌బాబు హాజరయ్యారు. ఈ పోటీల్లో 66 మంది మహిళలు, విద్యార్థినులు పోటీల్లో పాల్గొన్నారు. న్యాయనిర్ణేతలుగా న్యాయవాది లలితా జితేంద్ర, జయప్రద, పరిమళ వ్యవహరించారు. మొదటి బహుమతి డి.గౌతమి రూ.6 వేలు, రెండో బహుమతి ఎ.రేణుక రూ.4 వేలు, మూడో బహుమతి బి.శిరీష రూ.3 వేలు గెలుచుకున్నారు. వారికి ముఖ్య అతిథి, అతిథులు బహుమతులు ప్రదానం చేశారు. ఏబీఎన్ ఆంధ్రజ్యోతి సిబ్బంది పాల్గొన్నారు.



కర్నూలులో..



ఆదోనిలో ముగ్గును పరిశీలిస్తున్న న్యాయ నిర్ణేతలు

అక్రమ రిజిస్ట్రేషన్‌పై తనిఖీ



మాట్లాడుతున్న జిల్లా రిజిస్ట్రార్ చెన్నకేశవరెడ్డి

ఆదోని, జనవరి 5 (ఆంధ్రజ్యోతి) : ఆదోని పట్టణంలోని మండగిరి గ్రామ పంచాయతీ పరిధిలోని సర్వే నెంబరు 321-ఏలోని భూమిని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయడంపై జిల్లా రిజిస్ట్రార్ చెన్నకేశవరెడ్డి ఆదివారం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి వస్తున్నట్లు తెలుసుకున్న స్థానిక రిపోర్టర్లు ఫొటోలు తీస్తుండగా తీయరాదని హుకుం జారీ చేశారు. నకిలీ పత్రాలతో రిజిస్ట్రేషన్ చేసిన వ్యక్తిని వెనుకేసుకొస్తున్నారా అనడంతో తనిఖీలకు వచ్చామని సమాధానం ఇచ్చారు. అనంతరం కార్యాలయంలోని రికార్డులు, కంప్యూటర్‌లోని ఫైల్స్‌ను పరిశీలించారు. రూ.కోట్ల విలువ చేసే 6.51 ఎకరాల భూమిని అసలు యజమానిని గుర్తించకుండా నకిలీ ఆధార్ కార్డు, డెత్ సర్టిఫికెట్ సృష్టించినా గుర్తించకపోవడంపై సబ్ రిజిస్ట్రార్‌పై ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది. దీనిపై జిల్లా రిజిస్ట్రార్ చెన్న కేశవరెడ్డిని వివరణ కోరగా అక్రమ రిజిస్ట్రేషన్ వ్యవహారంపై రికార్డులను తనిఖీ చేశామని తెలిపారు. పూర్తి స్థాయిలో విచారణ చేపడుతున్నామన్నారు. నివేదికను అధికారులకు సమర్పిస్తామని తెలిపారు. బాధితుడికి న్యాయం చేస్తామని అన్నారు.

స్టేట్ కేన్సర్ హాస్పిటల్ సీఎస్‌ఆర్‌ఎంవోగా హేమనళిని బాధ్యతలు



కేన్సర్ హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ కృష్ణమోహన్ నుంచి ఉత్తర్వులు అందుకుంటున్న సీఎస్‌ఆర్‌ఎంవో డాక్టర్ హేమనళిని

కర్నూలు హాస్పిటల్, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోనే మొట్టమొదటి స్టేట్ కేన్సర్ హాస్పిటల్ సివిల్ సర్జన్ ఆర్ఎంవో డా.బి.హేమనళిని బాధ్యతలు చేపట్టారు. కర్నూలు జీజీహెచ్‌లో డిప్యూటీ సీఎస్‌ఆర్‌ఎంవోగా పని చేసిన డా.బి.హేమనళిని సివిల్ సర్జన్‌గా పదోన్నతి పొంది స్టేట్ కేన్సర్ హాస్పిటల్ సీఎస్‌ఆర్‌ఎంవోగా హాస్పిటల్ డైరెక్టర్ డా.కృష్ణప్రకాష్ సమక్షంలో విధుల్లో చేరారు. కర్నూలు జీజీహెచ్ నుంచి రిలీవ్ అయి స్టేట్ కేన్సర్ హాస్పిటల్ సివిల్ సర్జన్ ఆర్ఎంవోగా విధుల్లో చేరారు. ఈ సందర్భంగా కొత్త సీఎస్‌ఆర్‌ఎంవోకు స్టేట్ క్యాన్సర్ హాస్పిటల్ డైరెక్టర్ డా.కృష్ణ ప్రకాష్, అసోసియేట్ ప్రొఫెసర్ డా.ఉమామహేశ్వరరెడ్డి, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, గ్రేడ్-2 నర్సింగ్ సూపరింటెండెంట్లు జి.అనుసూయ, కె.రాజ్యలక్ష్మి, అభినందనలు తెలిపారు. రోగులకు మెరుగైన సేవలు అందేలా వైద్యుల సహకారంతో కృషి చేస్తానని కొత్త సీఎస్‌ఆర్‌ఎంవో డా.హేమనళిని తెలిపారు.

నేడు ఎడ్యుకేషనల్ రీసెర్చ్ ప్రోగ్రాం

కర్నూలు ఎడ్యుకేషన్, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): సర్వశిక్ష అభియాన్ ఆధ్వర్యంలో సోమవారం ఉదయం 10 గంటలకు స్థానిక కింగ్ మార్కెట్ బాలికల ఉన్నత పాఠశాలలో ఎడ్యుకేషనల్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ ప్రోగ్రాం జరుగనున్నట్లు డీఈవో శామ్యూల్ పాల్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమానికి ఎంపిక చేయబడిన 40 పాఠశాలలకు సంబంధించిన ఉపాధ్యాయులు హాజరవుతున్నారని చెప్పారు. ఈ కార్యక్రమం ఈఎండీపీ సమన్వయకర్త గోపాల్ పర్యవేక్షణలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లా సైన్స్ అధికారి రంగమ్మ విద్యార్థులకు ఎంటర్ ప్రెన్యూర్ మైండ్ సెట్ డెవలప్మెంట్ ప్రోగ్రాం కార్యక్రమం సంబంధించిన వివిధ సూచనలు, సలహాలు ఉపాధ్యాయులకు తెలియజేస్తారని చెప్పారు.

కబడ్డీ ఫైనల్‌లో కర్నూలు, వైజాగ్ జట్లు



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న కేఈ ప్రభాకర్

కర్నూలు స్పోర్ట్స్, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): మూల్పూరి రంగారావు స్మారక రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు కర్నూలు నగర శివారులోని డీడీపాడు కేఈ ప్రభాకర్ ఫాంహౌస్ వేదికైంది. కర్నూలు బాలబాలికలు నెల్లూరు, అనంతపురం జట్లు హోరాహోరీగా తలపడ్డాయి. కర్నూలు బాలబాలికలు నెల్లూరు, అనంతపురం జట్లపై హోరాహోరీగా తలపడ్డాయి. ఫైనల్‌కు ప్రవేశించాయి. బాలుర-1 సెమీఫైనల్ కర్నూలు నెల్లూరుపై 35-25 విశాఖపట్నం, చిత్తూరుపై 32-28 పాయింట్లతో నెగ్గి ఫైనల్‌కు ప్రవేశించింది. బాలికల విభాగంలో కర్నూలు, చిత్తూరు పై డ్రా అయింది. అదనపు సమయంలో 7-3 పాయింట్లతో కర్నూలు నెగ్గింది. అలాగే విశాఖపట్నం బాలికలు చిత్తూరుపై నెగ్గి ఫైనల్‌కు ప్రవేశించాయి. అంతకుముందు టోర్నమెంటు అధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ కేఈ ప్రభాకర్, కేవీ సుబ్బారెడ్డి, మల్లికార్జున రెడ్డి కర్నూలు, అంతపురం జట్లు (బాలికలు)ను పరిచయం చేసుకున్నారు. ఫైనల్‌లో కర్నూలు, విశాఖ బాలురు, కర్నూలు, విశాఖపట్నం బాలికలు ఆడాల్సి ఉంది.

బీచ్ హ్యాండ్‌బాల్ పోటీల్లో రెండో స్థానంలో కర్నూలు జట్టు



ద్వితీయ స్థానంలో నిలిచిన కర్నూలు జట్టుకు షీల్డ్ అందజేస్తున్న నిర్వాహకులు

అచ్యుతాపురం (అనకాపల్లి జిల్లా), జనవరి 5 (ఆంధ్రజ్యోతి): అచ్యుతాపురం మండలం పూడిమడకలో నిర్వహించిన రాష్ట్రస్థాయి బీచ్ హ్యాండ్‌బాల్ పోటీల్లో విశాఖ జిల్లా జట్టు ప్రథమ స్థానంలో నిలిచింది. రెండు రోజులపాటు నిర్వహించిన ఈ పోటీల్లో రాష్ట్రంలోని అన్ని ఉమ్మడి జిల్లాల నుంచి క్రీడా జట్లు పాల్గొన్నాయి. ఆదివారం జరిగిన తుది పోటీల్లో కర్నూలుపై విశాఖ జట్టు గెలుపొంది ప్రథమ బహుమతిని కైవసం చేసుకుంది. రెండో స్థానంలో కర్నూలు, మూడో స్థానంలో ప్రకాశం జిల్లా జట్లు నిలిచాయి. విజేత జట్లకు జనసేన పార్టీ ఉత్తరాంధ్ర వ్యవహారాల ఇన్‌చార్జి సుందరపు సతీశ్ కుమార్ షీల్డ్‌తోపాటు క్రీడాకారులకు వ్యక్తిగత మెడల్స్ పంపిణీ చేశారు. ఎలమంచిలి జనసేన పార్టీ ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ సొంత నిధులతో రాష్ట్రస్థాయి బీచ్ హ్యాండ్‌బాల్ పోటీలు నిర్వహించారు.

ముంగిట వేసే ముగ్గు లక్ష్మీదేవికి ఆహ్వానం

- సంప్రదాయం ఉట్టిపడేలా ముగ్గుల పోటీలు నిర్వహించారు
- స్త్రీ, శిశు సంక్షేమశాఖ పీడీ లీలావతి
- ముగ్గుల పోటీలు నిర్వహించడం అభినందనీయం
- డీఆర్‌డీఏ-వెలుగు ఏరియా కో ఆర్డినేటర్ నాగేంద్ర ప్రసాద్



మాట్లాడుతున్న లీలావతి, నాగేంద్రప్రసాద్

నంద్యాల కల్చరల్, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): ముగ్గు మహిళల్లో సృజనాత్మక శక్తిని తెలియజేస్తుంది, ముంగిట వేసే ముగ్గు లక్ష్మీదేవికి ఆహ్వానం పలుకుతుందని, ప్రకృతి సహజీవనాన్నీ సూచిస్తుందని నంద్యాల జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ (ఐసీడీఎస్) ప్రాజెక్టు డైరెక్టర్ (పీడీ) లీలావతి అన్నారు. నంద్యాల టెక్కె మార్కెట్ యార్డు ఆవరణలో ఏబీఎన్-ఆంధ్రజ్యోతి ఆధ్వర్యంలో సంతూర్ ముత్యాల ముగ్గుల పోటీకి పెద్దసంఖ్యలో హాజరైన మహిళలు కనువిందు చేసే ముగ్గులతో సంక్రాంతి పర్వదినానికి ముందే మహ్వానం పలికారు. విజేతలకు బహుమతులు ప్రదానోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన లీలావతి మాట్లాడుతూ మహిళలు వేసే ముగ్గులో సైన్సు, ఆధ్యాత్మికత ఉందాన్నరు. ముగ్గు వేస్తున్న సమయంలో మనిషిలో నాడి వ్యవస్థ యాక్టివ్ అవుతుందని, తద్వారా ఆరోగ్యం మెరుగు పడుతుందని, ప్రతి రోజు ముగ్గులు వేయడం ఎంతో మంచిదిని అన్నారు. ఆవుపేడతో కల్లాపు చల్లి, ముగ్గులు వేయడం, గడపకు పుసుపు రాయడం వల్ల బయట నుంచి హానికరమైన క్రిములు ఇంట్లోకి రావడని వివరించారు. ఐసీడీఎస్ ద్వారా మహిళలకు అందిస్తున్న సేవలు, మహిళలకు ఉన్న రక్షణ చట్టాలు గురించి వివరించారు. బాల్య వివాహాలు నివారించడంతో మహిళల పాత్ర ఎంతో కీలకంగా ఉండాలన్నారు. డీఆర్ డీఏ-వెలుగు ఏరియా కో-ఆర్డినేటర్ నాగేంద్రప్రసాద్ మాట్లాడుతూ ఆంధ్రజ్యోతి రెండు దశాబ్దాలకు పైగా సంక్రాంతి పర్వదినం పురస్కరించుకొని ముగ్గుల పోటీలు నిర్వహించడం అభినం దనీయం అన్నారు. మహిళల్లో దాగి ఉన్న కళను ఈ పోటీలు ద్వారా ప్రపంచానికి చాటి చెబుతున్నారన్నారు. భారతదేశంలో ముగ్గులు వేయడం ఒక ప్రాచీనకళ అన్నారు. ముగ్గు ద్వారానే చిత్రలేఖనం, డిజైనింగ్ వంటివి అనేకం వచ్చాయన్నారు. సంక్రాంతి గొప్పతనాన్ని మన పిల్లలకు వివరించి భారత సంస్కృతిని కాపాడుకోవాల్సిన కర్తవ్యం మనందరిపై ఉందన్నారు. పిల్లలకు మ నం ఇచ్చే ఆస్తి చదువు.. ఆ చదువే వారిని ఉన్నతి స్థితిలో చేరు స్తుందన్నారు. ఈ పోటీల్లో నంద్యాల, పాణ్యం, బనగానపల్లె నుంచి మహిళలు పాల్గొన్నారు.

రేషన్ డీలర్ల రాత పరీక్షల్లో 251 మంది ఉత్తీర్ణత

● నేడు ఇంటర్వ్యూలు
● ఒక పోస్టుకు ఐదుగురు చొప్పున పోటీ

కర్నూలు రూరల్, జనవరి 5(ఆంధ్రజ్యోతి): కర్నూలు రెవెన్యూ డివిజన్ పరిధిలోని రేషన్ డీలర్ల రాత పరీక్షలు ఆదివారం ప్రశాంతంగా జరిగాయి. నగరంలోని ఎ.క్యాంపులో ఉన్న ఇందిరాగాంధీ మెమోరియల్ మున్సిపాల్ హైస్కూల్‌లో పరీక్ష కేంద్రం ఏర్పాటు చేశారు. ఉదయం 10 గంటలకు ప్రారంభమై 11.30 గంటలకు పరీక్షలు ముగిశాయి. కర్నూలు రెవెన్యూ డివిజన్ పరిధిలోని 74 ఖాళీ రేషన్ దుకాణ పోస్టులకుగాను 875 దరఖాస్తులు వచ్చాయి. వాటిలో పలు దరఖాస్తులు కొన్ని సర్టిఫికెట్లు లేకపోడంతో తిరస్కరణకు గురయ్యాయి. మొత్తం 720 మంది అభ్యర్థులకు హాల్ టికెట్లు జారీ చేయగా అందులో 625 మంది అభ్యర్థులు రాత పరీక్షలకు హాజరైనట్లు ఏఎస్‌వో వెంకటేశ్వరరెడ్డి తెలిపారు. మిగిలిన 95 మంది అభ్యర్థులు గైర్హాజరైనట్లు ఆయన తెలిపారు. రెవెన్యూ అధికారులు నిర్వహించిన రాత పరీక్షలు ముగిసిన అనంతరం సాయంత్రం 4 గంటలకు అభ్యర్థుల ఫలితాలు విడుదల చేశారు. విడుదల చేసిన పరీక్ష ఫలితాల జాబితాను కర్నూలు రెవెన్యూ డివిజన్ పరిధిలో ఉన్న కర్నూలు అర్బన్, కర్నూలు రూరల్, కల్లూరు, ఓర్వకల్లు, కోడుమూరు, గూడూరు, సీ బెలగళ్, వెల్దుర్తి మండల తహసీల్దార్ కార్యలయాలకు పంపారు. అంతేగాకుండా కర్నూలు ఆర్డీవో కార్యాలయంలో కూడా నోటీసు బోర్డులో ఉత్తీర్ణులైన అభ్యర్థుల జాబితాను ఉంచారు. రాత పరీక్షల్లో మొత్తం 251మంది అభ్యర్థులు ఉత్తీర్ణులయ్యారు. ఉత్తీర్ణులై అభ్యర్థులందరూ సోమవారం కర్నూలు ఆర్డీవో కార్యాలయంలో జరిగే ఇంటర్వ్యూలకు రావాలని ఏఎస్‌వో వెంకటేశ్వరరెడ్డి తెలిపారు. ఒక పోస్టుకు ఐదుగురు చొప్పున అభ్యర్థులను ఇంటర్వ్యూలకు పిలుస్తున్నట్లు ఆయన తెలిపారు. అందులో ఎంపికైన అభ్యర్థులకు మాత్రమే రేషన్‌దుకాణం కేటాయిస్తామన్నారు.

ఇసుక డంపు సీజ్

సి.బెళగల్, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): మండలంలోని బురాన్‌దొడ్డి గ్రామంలో రెవెన్యూ అధికారులు ఇసుక డంపును సీజ్ చేశారు. ఆదివారం గ్రామానికి చెందిన వెంకటేశులు అనే రైతు కల్లంలో 50 ట్రాక్టర్ల ఇసుక డంపు ఉన్నట్లు గ్రామస్థులు అధికారులు సమాచారం ఇచ్చారు. దాంతో రెవెన్యూ అధికారులు పరిశీలించి ఇసుక డంపును సీజ్ చేశారు. అధికారుల ఆదేశాల మేరకు గ్రామ వీఆర్వో ఇసుక డంపును పంచనామ నిర్వహించి కేసు నమోదు చేసినట్లు తెలి పారు.

విద్యుత్ చార్జీలను తగ్గించాలి

కర్నూలు న్యూసిటీ, జనవరి 5(ఆంధ్రజ్యోతి): విద్యుత్ చార్జీలను వెంటనే తగ్గించాలని ప్రజాస్వామ్య సంఘాల ఐక్యవేదిక కన్వీనర్ బస్తిపాడు రామక్రిష్ణారెడ్డి డిమాండ్ చేశారు. సీపీఐ నగర సమితి అధ్వర్యంలో ధర్నా చౌక్ వద్ద నిర్వహిస్తున్న నిరాహారదీక్షలు ఆదివా రం మూడో రోజుకు చేరాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ చార్జీలను తగ్గిస్తామని కూటమి ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. తక్షణమే విద్యుత్ చార్జీ లను తగ్గించడంతోపాటు సీఎం చంద్రబాబు ఇచ్చిన హామీ మేరకు పేదలకు ఇళ్లస్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్ర మంలో నగర కార్యవర్గసభ్యుడు ఎం.బీసన్న, నగర కార్యదర్శి పి. రామక్రిష్ణారెడ్డి, జి.చంద్రశేఖర్, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

కుల ధ్రువీకరణ పత్రం అందించండి


ఎమ్మెల్యేకు వినతి పత్రం ఇస్తున్న బుడగ జంగాల నాయకులు

కోడుమూరు, జనవరి 5(ఆంధ్రజ్యోతి): కుల ధ్రువీకరణ పత్రాలు తమకు అందించాలని ఏపీ బేడ బుడగ జంగం హక్కుల పోరాట సమితి జిల్లా యూత్ అధ్యక్షుడు సిరిగిరి మద్దిలేటి ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరిని కోరారు. కర్నూలు మండలంలో పసుపుల గ్రామంలోని ఎమ్మెల్యేను ఆదివారం కలిసి సమస్యను వివరించారు. కుల ధ్రువీకరణ పత్రం లేకపోవడంతో మా కులానికి ప్రభుత్వ పథకాలు అందడంలేదన్నారు. ఈవిషయాన్ని సీఎం చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. అలాగే కోడుమూరు పట్టణంలోని బుడగ జంగాల కాలనీలో రోడ్లు, డ్రైనేజీలు లేక చాలా ఇబ్బం దులకు పడుతున్నామన్నారు. కార్యక్రమంలో సంఘం సీనియర్ నాయకులు సిరిగిరి తిమ్మప్ప, దూపం మద్దిలేటి, చిట్టిబాబు, శ్రీరామ్ పాల్గొన్నారు.

తాగునీటి సమస్యను పరిష్కరించండి


ఎంపీ నాగరాజుకు వినతిపత్రం ఇస్తున్న సీపీఎం నాయకులు

కర్నూలు రూరల్, జనవరి 5(ఆంధ్రజ్యోతి): కర్నూలు మండలం ఈ.తాండ్రపాడు గ్రామంలో నెలకొన్న తాగునీటి సమస్యను పరిష్కరించాలని సీపీఎం మండల కార్యదర్శి పీబీ ఉశేనయ్య, గ్రామ సర్పంచు బాలాపీరా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజుకి సీపీఎం ఆధ్వర్యంలో గ్రామస్థులతో కలిసి వారు ఆదివారం వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా ఉశేనయ్య, బాలపీరా మాట్లాడుతూ గ్రామానికి జల్‌జీవన్ మిషన్ పథకం ద్వారా సురక్షిత మంచినీటి సౌకర్యం కల్పించాలని, ఇందిరమ్మ కాలనీలో హెడ్ ఓవర్ ట్యాంకు నిర్మించాలని, ఎస్సీ కాల నీలో శిథిలావస్థలో ఉన్న వాటర్ ట్యాంకును తొలగించి నూతనంగా మరో ట్యాంకును నిర్మించాలని ఎంపీని కోరారు. ఎంపీని కలిసిన వారిలో వార్డు సభ్యుడు కేటి వెంటేశ్వర్లు, ఎస్.గోపాల్, ముని స్వామి, బి.నాయుడు పాల్గొన్నారు.


సొంత ఊరు రుణం తీర్చుకుంటా: ఎంపీ: పంచలింగాల గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి సొంత ఊరు రుణం తీర్చుకుంటానని కర్నూలు పార్లమెంటు సభ్యుడు బస్తిపాటి నాగరాజు అన్నారు. ఎంపీ నాగరాజు తన స్వగ్రామమైన కర్నూలు మండలం లోని పంచలింగాల గ్రామంలో సీసీరోడ్డు నిర్మాణానికి ఆదివారం భూమి పూజ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని ఎస్సీ కాలనీలో రూ.14లక్షల నిధులతో నూతనంగా సీసీ రోడ్డు నిర్మాణం చేపడుతున్నట్లు వివరించారు. కార్యక్రమంలో మండల వైస్ ఎంపీపీ నెహమ్యా, టీడీపీ నాయకులు గొల్లకృష్ణ, రజాక్ పాల్గొన్నారు.

అర్హులందరికీ పథకాలు అందాలి

కర్నూలు అర్బన్, జనవరి 5(ఆంధ్రజ్యోతి): అర్హులందరికీ పథకాలు అందించాలని ఎంపీ బస్తిపాటి నాగరాజు అన్నారు. ఆదివారం నగరంలోని ఎంపీ కార్యాలయంలో బీసీ కార్పొరేషన్ ఈడీ జాకీర్ హుస్సేన్ ఎంపీ నాగరాజును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో కార్పొరేషన్లను నిర్వీర్యం చేయడంతో అనేక మంది యువత ఉపాధి కోల్పోయారన్నారు. కూటమి ప్రభుత్వం మళ్లీ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ నిధులన మంజూరు చేస్తూ ఉపాధి అవకాశాలు కల్పిస్తుం దన్నారు. కార్యక్రమంలో కురువ కార్పొరేటర్ డైరెక్టర్ రామక్రిష్ణ, కార్పొరేటర్ పరమేష్ పాల్గొన్నారు.

సృజనకు ప్రతిబింబాలు

రంగవల్లులు



ముగ్గుల పోటీల్లో పాల్గొన్న మహిళలు


ముగ్గులు వేయడానికి వస్తున్న మహిళలు

కార్యక్రమానికి వస్తున్న టీజీ వెంకటేశ్


ముగ్గులను పరిశీలిస్తున్న సమాచార శాఖ డీడీ జయమ్మ


ఎమ్మెల్యే గౌరు చరితకు మెమెంటోను అందిస్తున్న ఆంధ్రజ్యోతి బీఎం లక్ష్మణ్


ద్వితీయ విజేతకు బహుమతి ఇస్తున్న ఎమ్మెల్యే


తృతీయ విజేతకు బహుమతి ఇస్తున్న డీఆర్వో

కర్నూలు కల్చరల్, జనవరి 5(ఆంధ్రజ్యోతి): రానున్న సంక్రాంతి పర్వదిన సందర్భంగా 'ఆంధ్రజ్యోతి-ఏబీఎన్' నిర్వహిస్తున్న సంతూర్ ముత్యాల ముగ్గుల పోటీలు, గార్డెనింగ్ పార్ట్నర్ క్రాఫ్ట్‌వారి పర్‌ఫెక్ట్..ఫ్యాషన్ పార్ట్నర్ డిగోసెల్ వారి సెల్సియా (ట్రెండీ మహి శల ఇన్నర్‌వేర్) ఆధ్వర్యంలో, స్థానిక స్పాన్సర్లుగా టీజీవీ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ ఛైర్మన్, రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేశ్, ఆయన తనయుడు, రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్‌ల సహ కారంతో, మాంటిస్సోరి విద్యాసంస్థల డైరెక్టర్ కేఎస్‌వీ రాజశేఖర్‌ల సౌజన్యంతో నగరంలోని ఏ.క్యాంపు మాంటిస్సోరి హైస్కూల్ క్రీడా మైదానంలో ఏర్పాటు చేసిన ముగ్గుల పోటీలకు స్పందన లభించింది. 307 మంది మహిళలు పోటా పోటీగా వేసిన ముగ్గులన్నీ మురిపింపజేశాయి. ఉదయం 8 గంటల నుంచే మహిళలు పోటీ కేంద్రానికి చేరుకోవడం, తమ పేర్లు నమోదు పట్టికలో సరిచూ సుకోవడంలో మునిగిపోయాయి. ఉదయం 10.30 గంటల నుంచి ప్రారంభమైన ఈ పోటీలు 12.30 గంటల వరకు కొనసాగాయి. రెండు గంటల వ్యవధిలో మహిళలు ముగ్గులను ఆకర్షణీయంగా తీర్చిదిద్దారు. ఈ పోటీలకు న్యాయ నిర్ణేతలుగా అధ్యాపకులు డాక్టర్ దండెబోయిన పార్వతీదేవి, టీవీ పద్మలత, చిత్రకళా ఉపాధ్యాయుడు సర్దార్ రాముడు వ్యవహరించారు.

గతంలోనూ బహుమతులు అందుకున్నా..

గతంలోనూ అనేక ముగ్గుల పోటీల్లో నాకు బహుమతులు లభిం చాయి. ఆంధ్రజ్యోతి-ఏబీఎన్ గత కొన్నేళ్లుగా నిర్వహిస్తున్న పోటీ ల్లోనూ నాకు బహుమతులు లభించాయి. రాష్ట్రస్థాయి పోటీలకు కూడా వెళ్లి వచ్చాను. రాష్ట్ర స్థాయిలోనూ ఒకసారి ప్రథమ బహుమతి అందుకున్నాను. ఈ ముగ్గుల పోటీలకు బహుమతులు ఆశించి కాకుండా నాలోని ప్రతిభను, సృజనకు పదును పెట్టాలనే ఆలోచ నతో ఏటా పోటీల్లో పాల్గొంటున్నాను. ఈ ఏడాది జిల్లాస్థాయిలో ప్రథమ బహుమతి రావడం సంతోషంగా ఉంది.

- ఆర్. గౌతమి, (ప్రథమ బహుమతి విజేత) కర్నూలు

అమ్మ ప్రోత్సాహంతో ముగ్గులు నేర్చుకుంటున్నా..

మా అమ్మ ప్రోత్సాహంతో నేను ముగ్గులు నేర్చుకుంటున్నారు. సంక్రాంతి పండుగలో ముగ్గులకు ఎనలేని ప్రాధాన్యం ఉంటుంది. ఆంధ్రజ్యోతి వారు ముగ్గుల పోటీలతో మహిళలను ప్రత్యేకించి గృహిణులకు ఈ పోటీల ద్వారా ప్రోత్సహించడం సంతోషంగా ఉంది. నాకు ద్వితీయ బహుమతి వచ్చినందుకు ఆనందంగా ఉంది.

- శరణ్య, బీటెక్ విద్యార్థిని, (ద్వితీయ బహుమతి విజేత), కర్నూలు

భావితరాలకు చాటి చెప్పేలా పోటీలు

నేను గత ఆరేడు ఏళ్లుగా పోటీలకు వస్తున్నాను. ఇతరులు వేసే ముగ్గుల్లోని కొత్తదనాన్ని తెలుసుకుంటున్నాను. బహుమతులు, గెలుపు ఓటముల కన్నా, మంచి ముగ్గులను చూసే, నేర్చుకునే అవకాశం ఈ పోటీల వల్ల కలుగుతుంది. ఈ సంప్రదాయాన్ని భావితరాలకు చాటి చెప్పేలా పోటీలు ఉండటం అభినందనీయం.

- ఎం రేణుక, (తృతీయ బహుమతి విజేత), కర్నూలు


పేర్లు నమోదు చేసుకుంటున్న ఆంధ్రజ్యోతి సిబ్బంది





ముగ్గులు వేస్తున్న మహిళలు


ముగ్గులను పరిశీలిస్తున్న ఆంధ్రజ్యోతి సిబ్బంది


సంతూరు గిఫ్ట్ ప్యాకును ఇస్తున్న ఆంధ్రజ్యోతి బీఎం





టీజీ వెంకటేష్‌కు మెమొంటో ఇస్తున్న ఆంధ్రజ్యోతి సిబ్బంది, బహుమతులు అందుకున్న వారితో అతిథులు


ఆకట్టుకున్న ముగ్గులు

క్రికెట్ విజేత బ్రాహ్మణకొట్కూరు

కోడుమూరు రూరల్, జనవరి 5(ఆంధ్రజ్యోతి): మండలంలోని ప్యాలకుర్తిలో క్రిస్మస్, న్యూఇయర్ వేడుకలను పురస్కరించుకుని టీడీపీ నాయకులు జిల్లా స్థాయి క్రికెట్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీలకు వివిధ ప్రాంతాల నుంచి సుమారు 28 టీంలు హాజరయ్యాయి. గత వారం రోజులుగా పోటీలు రసవత్తరంగా సాగాయి. ఆదివారం బ్రాహ్మణకొట్కూరు జాక్స్ ప్యారో టీం, ప్యాలకుర్తి ఎస్సీ కాలనీ టీముల మధ్య జరిగిన ఫైనల్ పోటీ హోరాహోరీగా ముగిసింది. ఫైనల్ విజేతగా బ్రాహ్మణకొట్కూరు నిలిచింది. విజేత, రన్నర్ జట్లకు టీడీపీ నాయకులు రూ. 50వేలు, రూ.30 వేల చొప్పున నగదు బహుమతి ప్రకటించారు. ఎస్ఐ శ్రీని వాసులు చేతుల మీదుగా విజేతలకు బహుమతి ప్రదానం చేశారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఉగాది వెంకటేశ్వర్లు, రంగన్న యాదవ్, సీతారాముడు, సునీల్, తులసీరెడ్డి, కలీం, అలీంబాషా, సుభాన్ పాల్గొన్నారు.

చదువుతోపాటు క్రీడలు అవసరం

కర్నూలు స్పోర్ట్స్, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు అవసరమని రాగమయూరి బిల్డర్స్ అధినేత కేజే రెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక ఏ.క్యాంపులోని ఉయ్యాలవాడ నరసిం హారెడ్డి సర్కిల్‌లో సమీపంలో ఉన్న కేజేరెడ్డి నివాసంలో విద్యార్థులు మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం తైక్వాండో బెల్టు గ్రేడింగ్ పోటీలను ఆయన ప్రారంభించారు. అనంతరం పోటీల్లో పాల్గొన్న విద్యార్థులకు కేజే రెడ్డి సర్టిఫికెట్లు, మెడల్స్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువుతోపాటు క్రీడలు అవసరమన్నారు. అనంతరం తైక్వాండో అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ టి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కొండారెడ్డి బురుజు సమీపంలో విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నామన్నారు. కార్యక్రమంలో అకాడమి కార్యదర్శి టి.అజయ్, టోర్నమెంటు ఆర్గనైజర్ టి.తేజ పాల్గొన్నారు.

నేడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక

కర్నూలు న్యూసిటీ, జనవరి 5(ఆంధ్రజ్యోతి): నగర పాలక కార్యాలయంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కమిషనర్ ఎస్.రవీంద్రబాబు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. కాలనీల్లో ఏమైనా సమస్యలు ఉంటే నగర పాలక కార్యాలయంలో జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అర్జీ ఇవ్వాలని ఆయన కోరారు.

తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు: కమిషనర్

కర్నూలు న్యూసిటీ, జనవరి 5(ఆంధ్రజ్యోతి): రానున్న వేసవిలో నగరంలో తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు తీసుకుంటామని కమిషనర్ ఎస్.రవీంద్రబాబు అన్నారు.. ఆదివారం అశోక్‌నగర్‌లోని నీటిశుద్ధి కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో పైపులైన్లు లీకేజీ అవుతుంటే వాటికి మరమ్మతులు చేయించాలన్నారు. అనంతరం నీటిశుద్ధి కేంద్రంలోని నర్సరీని ఆయన పరిశీలించారు.

బుడ్డా వెంగళరెడ్డి సేవలు నేటి తరానికి అందించాలి : మంత్రి బీసీ


'రేనాటి చంద్రుడు' పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి

కర్నూలు కల్చరల్, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): రేనాటి చంద్రు డిగా ఖ్యాతికెక్కిన ఉయ్యాలవాడ బుడ్డా వెంగళరెడ్డి చేసిన దాన ధర్మాల చరిత్ర, ఆయన సేవలు నేటి తరానికి అందించాల్సిన అవస రం ఎంతో ఉందని రోడ్డు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి అన్నారు. ఆదివారం సాయంత్రం బనగానపల్లిలోని మంత్రి కార్యాల యంలో రేనాటి చంద్రుడు' పుస్తకం (నవల) ఆయన ఆవిష్కరిం చారు. పుస్తక రచయిత, టీజీవీ కళాక్షేత్రం అధ్యక్షుడు పత్తి ఓబు లయ్య పుస్తకంలో బుడ్డా వెంగళరెడ్డి జీవిత విశేషాలను, ఆయన చేసిన దానధర్మాలను మంత్రికి వివరించారు. ఈ సంద ర్భంగా మంత్రి బీసీ మాట్లాడుతూ ఒకప్పుడు రాష్ట్రంలో కరువు తాండవి స్తున్న కాలంలో జిల్లాలో డొక్కల కరువుగా మారిందని, అప్పుడు బుడ్డా వెంగళరెడ్డి గంజి కేంద్రాలను ఏర్పాటు చేసి, అన్నార్థులకు అండగా నిలిచారని కొనియాడారు. ఆయన ఆనాడు ప్రజలకు అందించిన సేవలను ఈనాటి తరానికి తెలియజేసేలా పుస్తకాన్ని ముందుకు తీసుకురావడం అభినందనీమని పుస్తక రచయిత పత్తి ఓబులయ్యను ప్రత్యేకంగా ప్రశంసించారు. కార్యక్రమంలో టీజీవీ కళాక్షేత్రం ఉపాధ్యక్షుడు సీవీ రెడ్డి, బనగానపల్లె అరుణభారతి సంస్థ అధ్యక్షుడు బీసీ రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం

కల్లూరు, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): క్రీడలతో మానసిక ఉల్లాసం కలుగుతుందని పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత అన్నారు. గత నెల హైదరాబాద్‌లోని కీయో జపాన్ శోటోకాన్ కరాటే పోటీల్లో ప్రతిభ చాటిన క్రీడాకారులు ఆదివారం స్థానిక మాదవీనగర్ ఎమ్మెల్యే నివాసంలో గౌరు చరితను మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యే కరాటేలో ప్రతిభ చాటిన క్రీడాకారులను అభినందించారు. మాజీ మార్కెట్‌యార్డ్ ఛైర్మన్ పెరుగు పురుషోత్తం రెడ్డి, తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్‌యాదవ్ పాల్గొన్నారు.

'ఉయ్యాలవాడ సేవా సమితి అభివృద్ధికి కృషిచేద్దాం'


క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఉయ్యాలవాడ నరసింహారెడ్డి సేవా సమితి ప్రతినిధులు

కర్నూలు కల్చరల్, జనవరి 5(ఆంధ్రజ్యోతి): ఉయ్యాలవాడ నరసింహారెడ్డి సేవా సమితి అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. ఆదివారం కృష్ణనగర్ కాలనీ 26వ వార్డు కార్పొరేటర్ దండు లక్ష్మీకాంతరెడ్డి ఆధ్వర్యంలో ఉయ్యాలవాడ నరసింహారెడ్డి సేవాసమితి కార్యవర్గ సమావేశం నిర్వహించారు. సమితి గౌరవాధ్యక్షుడు జోగి వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ కర్నూలులోని సప్తగిరికాలనీలో ఉయ్యాలవాడ నరసింహారెడ్డి విగ్రహ స్థాపనకు 17 వార్డు ప్రజలు పెద్ద ఎత్తున పోరాటాలు, ఆర్థిక సహాయ సహకారాలు అందించారన్నారు. ప్రధాన కార్యదర్శి ఎ.ప్రతాపరెడ్డి మాట్లాడుతూ సభ్యత్వ నమోదుని ఒక ఉద్యమంగా చేపట్టామన్నారు. సమితి గౌరవాధ్యక్షుడు డాక్టర్ కేవీ సుబ్బారెడ్డి మాట్లాడుతూ సమితి అభివృద్ధికి తనవంతు సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని అన్నారు. 17వ వార్డు కార్పొరేటర్ కైప పద్మలత మాట్లాడుతూ సమితి కార్యాలయానికి తగిన ఏర్పాటుకు కృషి చేస్తానని అన్నారు. అనంతరం జాయింట్ సెక్రటరీ ఎంవీ రమణారెడ్డి, 25వ వార్డు కార్పొరేటర్ డి. లక్ష్మీకాంతారెడ్డి మాట్లాడారు. అనంతరం ఉయ్యాల నరసింహారెడ్డి గారి 2025 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్ర మంలో సమితి అధ్యక్షుడు బి.విజయమోహన్‌రెడ్డి, వై.వేణుగోపాల్‌రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, విశ్రాంత ప్రిన్సిపాల్ కృష్ణారెడ్డి, సువర్ణారెడ్డి, రామచంద్రారెడ్డి, ప్రకాశరెడ్డి, దివాకర్‌రెడ్డి, నాగార్జునరెడ్డి, విజయ కుమార్‌రెడ్డి, జితేంద్ర, సురేష్‌కుమార్, శ్రీనివాసయాదవ్, జి.సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

వడ్డె ఓబన్న జయంతి ఉత్సవాలను జయప్రదం చేద్దాం

కర్నూలు అర్బన్, జనవరి 5(ఆంధ్రజ్యోతి): వడ్డె ఓబన్న జయంతి ఉత్సవాలను జయప్రదం చేయాలని సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బత్తుల లక్ష్మీకాంతయ్య పిలుపునిచ్చారు. ఆదివారం బిర్లా కాంపౌండ్‌లోని ఆ సంఘం కార్యాలయంలో జయంతి ఉత్సవాల పోస్టర్‌ను విడుదల చేశారు. బీసీ నాయకులు నక్కలమిట్ట శ్రీనివాసులు, మద్దూరు సుభాష్ చంద్రబోస్, శేషఫణి, మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

రంగుల హరివిల్లు

- ఆదోనిలో ఏబీఎన్-ఆంధ్రజ్యోతి ముగ్గుల పోటీలు
- ఉత్సాహంగా పాల్గొన్న మహిళలు, యువతులు











ఇదిగో రంగుల ప్రపంచం.. ఏబీఎన్ ఆంధ్రజ్యోతి మత్యాలముగ్గుల పోటీలు ఏరియల్ వ్యూ, ఇన్‌సెట్‌లో విజేతలు

సంక్రాంతి ముందే కనిపిస్తోంది



మైదానంలో వేసిన ముగ్గులను చూస్తుంటే సంక్రాంతి పండగ ముందే కనిపిస్తోంది. ముగ్గుల పోటీలతో యువతులు, మహిళల్లో ఉత్సాహం కనిపిస్తోంది. గతేడాది కూడా స్పాన్సరులుగా వ్యవహరించినందుకు ఆనందంగా ఉంది. మహిళలు సందేశం ఇచ్చేలా ముగ్గులు వేశారు. కాలం మారుతున్నా సాంప్రదాయాలను పోకూడదని మా ఉద్దేశ్యం. **- బత్తిన లక్ష్మీనారాయణ, పారిశ్రామిక వేత్త**

ఆదోని/ టౌన్/ అగ్రికల్చర్, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): సంక్రాంతి ముందే వచ్చినట్లుగా రంగుల హరివిల్లు నేలను తాకినట్లు కనిపించింది. ఆదోని పట్టణంలోని మిల్టన్ పాఠశాల మైదానంలో ఆదివారం ఉదయం ఆదోని పీసీ ఇన్‌చార్జి బత్తిన మల్లికార్జున ఆధ్వర్యంలో ముగ్గులు పోటీలు నిర్వహించారు. ముగ్గుల పోటీల స్పాన్సర్లుగా బత్తిన లక్ష్మీనారాయణ, హనుమంతమ్మ దంపతులు, బత్తిన కుబేర్‌నాథ్ వ్యవహరించారు. కో స్పాన్సర్లుగా గార్డెనింగ్ పార్టనర్ క్రాఫ్ట్ పర్‌ఫెక్ట్.. ఫ్యాషన్ పార్టనర్ డిగ్‌సెల్ సెల్సియా (ట్రెండీ మహిళల ఇన్నర్‌వేర్) వారు వ్యవహరించారు.

సాంప్రదాయాలను కాపాడుతున్న ఆంధ్రజ్యోతి

పోటీల్లో 66 మంది మహిళలు, విద్యార్థినులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ సోమన్న మాట్లాడు తూ మన సంస్కృతి సాంప్రదాయాలను ఆంధ్రజ్యోతి- ఏబీఎన్ కాపాడుతోం దన్నారు. పండుగ విశిష్టత, సంస్కృతిపై మహిళలకు ఉన్న గౌరవాన్ని ప్రోత్సహించేలా పోటీలు ఉన్నాయన్నారు. ఇటువంటి పోటీలకు తనవంతు సహకారం అంది స్తానని తెలిపారు. న్యాయ నిర్ణేతలుగా న్యాయవాది లలితా జితేంద్ర, జయప్రద, పరిమళ వ్యవహరిం చారు. ప్రసాద్, చిన్న, రవికుమార్, స్వరూప్ కుమార్, వెంకటరమణ, శివకేశవ్, మగ్దూం పాల్గొన్నారు.

విజేతలు వీరే

పోటీల్లో ప్రథమ స్థానంలో నిలిచిన గౌతమికి రూ.6వేల నగదు బహుమతిని అందజేశారు. రెండో స్థానంలో నిలిచిన ఎ. రేణుక రూ.4వేల నగదును అందుకున్నారు. తృతీయ బహుమతి గెలుచుకున్న బి.శిరీషా పాటిల్‌కు రూ.3వేల నగదును అందచేశారు. ముగ్గురి పారిశ్రామికవేత్త బత్తిన లక్ష్మీనారాయణ, హనుమంతమ్మ, బత్తిన కుబేర్‌నాథ్, మల్లీశ్వరి, నెలగొండ తిమ్మప్ప, బత్తిన లోకనాథ్, మంజుల, ఆంధ్రజ్యోతి పీసీ ఇన్‌చార్జి మల్లికార్జున బహుమతులను అందజేశారు. కన్సోలేషన్ బహుమతులకు కల్యాణి, అనిత, పల్లవి, శ్వేత, శృతి, శాంతి ఎంపికయ్యారు. వీరికి డీఎస్పీ సోమన్న, మిల్టన్ గ్రామర్ స్కూల్ అదినేత రమేష్ బాబు, సీఈవో వెంకటేష్, బత్తిన లక్ష్మీనారాయణ, బత్తిన కుబేర్ నాథ్ అందజేశారు.



మొదటి బహుమతి అందజేస్తున్న అతిథులు డీఎస్పీ, బత్తిన కుటుంబ సభ్యులు





రైతన్నకు సిరులు.. చూడముచ్చట



ఆనందం పొంగాలి.. ఆకట్టుకున్న ముగ్గు

సంతోషంగా ఉంది



ప్రతి ఏడాదీ ఆంధ్రజ్యోతి- ఏబీఎన్ ముగ్గుల పోటీల పట్ల మక్కువతో హాజరయ్యాను. సందేశంతో పాటు సంక్రాంతి విశిష్టతను తెలిపాను. ప్రథమ విజేతగా నిలవడంతో సంతోషంగా ఉంది. **- గౌతమి, ప్రథమ బహుమతి విజేత**

ప్రోత్సహించడం అభినందనీయం



ఏబీఎన్ ఆంధ్రజ్యోతి మహిళలను ప్రోత్సహించి ముగ్గుల పోటీలు నిర్వహించడం అభినందనీయం. ముగ్గులపై ఆసక్తిని పెంచాలన్న తలంపుతో పాల్గొన్నా. ఈ ఏడాది ద్వితీయ బహుమతి సాధించాను. **- రేణుక, ద్వితీయ బహుమతి విజేత**

బహుమతి వస్తుందనుకోలేదు



బహుమతి వస్తుందని అనుకోలేదు. పోటీలకు మహిళలు, విద్యార్థినులు సైతం వచ్చారు. **- శిరీష పాటిల్, తృతీయ బహుమతి**

చౌక దుకాణాల ఇంటర్వ్యూకు 116 మంది : ఆర్డీవో



పరీక్షను పర్యవేక్షిస్తున్న ఆర్డీవో భరత్ నాయక్

పత్తికొండ, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): రెవెన్యూ డివిజన్ పరిధిలో 31 చౌక దుకాణాలకు పట్టణంలోని జూనియర్ కళాశాలలో ఆదివారం రాత పరీక్ష నిర్వహించినట్లు ఆర్డీవో భరత్‌నాయక్ తెలిపారు. ఖాళీగా ఉన్న 44 చౌక ధరల దుకాణాలకు నోటిఫికేషన్ జారీచేయగా, 31 కాణాలకు 264 దరఖాస్తులు అందాయని, 52 దరఖాస్తులను తరిస్కరించామని అన్నారు. 199 మందికి గాను రాతపరీక్షలో 116మంది ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. వీరికి సోమవారం 6వ తేదీన ఇంటర్వ్యూలు నిర్వహించి అర్హులను 31 చౌకదుకాణాల డీలర్లుగా నియమిస్తామని ఆర్డీవో తెలిపారు.

కూరుకుపోయే దారి



మండలంలోని రాంపల్లి అడ్డ రోడ్డు వద్ద పత్తికొండ, ప్యాపిలి ప్రధాన రహదారిపై హంద్రీనీవా పైపులైన్లు లీకేజీ కావడంతో రహదారి ధ్వంసమై, గుంతలు పడి వాహనాదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. గుంతల్లో వాహనాలు ఇరుక్కుపోతు న్నాయని మరమ్మతులు చేయాలని టీడీపీ నాయకులు సోమశేఖర్‌గౌడ్, పెద్దయ్య, మోహన్, తదితరులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. **- తుగ్గలి**

ఎంఎస్‌ఎంఈలకు గుర్తింపు

మద్దికెర, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): మండలంలోని గ్రామాల్లో చిన్న సూక్ష్మ మధ్యతరహా పరిశ్రమల సర్వే చేస్తున్నారు. ఆదివారం సచివాలయ సిబ్బంది ఇంటింటికి తిరిగి వివరాలు సేకరించారు. పారిశ్రామిక రంగ బలోపేతమే లక్ష్యంగా ఎంఎస్‌ఎంఈలను గుర్తించి ఒకేతాటిపై తెస్తున్నామని ఉద్యోగులు జాకీర్, వెంకటేశ్, బాలు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సర్వే నిర్వహిస్తున్నట్లు ప్రజలు సహకరించాలని కోరారు.

రైతులకు అన్యాయం చేస్తే సహించం

తుగ్గలి, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): జియో మైసూరు కంపెనీకి భూములిచ్చిన బాధిత రైతులకు అన్యాయం చేస్తే సహించమని బీజేపీ కిసాన్‌మోర్చా ఉపాధ్యక్షుడు హేమసుందర్ రెడ్డి హెచ్చరించారు. ఆదివారం జొన్నగిరి గ్రామ సమీపంలోని జియో మైసూరు కంపెనీ పరిసరాలను పరిశీలించారు. 1,500 ఎకరాలు లీజుకు తీసుకున్న కంపెనీ 350 ఎకరాలు మాత్రమే కొనుగోలు చేసి ఫ్యాక్టరీ స్థాపించడం అన్యాయం అన్నారు. మిగిలిన భూములను కూడా కొనుగోలు చేసి రైతులకు న్యాయం చేయాలని, గతంలో తక్కువ ధరలు చెల్లించాలని, ఎక్కువ ధర చెల్లించాలన్నారు. పండ్ల తోటల రైతులు నష్టపోతారని వారికి పరిహారం, ఉద్యోగాలు ఇవ్వాలన్నారు.

ఎస్సీలుగా నమోదుపై చర్యలు తీసుకోవాలి

ఆలూరు, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): కులగణనలో ఎస్సీలుగా నమోదు చేసుకున్న మాదాసీ కురువ, మాదరి కురువలపై చర్యలు తీసుకోవాలని మాల మహానాడు జిల్లా అధ్యక్షులు మహానంది డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం దళిత, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆదోని సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద రిలే నిరాహార దీక్ష చేస్తున్నామన్నారు. ఆదోని డివిజన్ లోని దళిత నాయకులు హాజరు కావాలని పిలుపునిచ్చారు..

పాదయాత్రలో భాగస్వాములు కండి

ఆలూరు, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): రహదారులను బాగు చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం తలపెట్టిన పాదయాత్రకు మద్దతు ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ ఆలూరు ఇన్‌చార్జి చిప్పగిరి లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు. ఆదివారం గ్రామాల ప్రజలు, ప్రజా సంఘాల మద్దతు కోరారు. ఎన్నో ఏళ్లుగా రహదారులు గుంతలమయంగా మారి వాహనదారులు ప్రజలు ఇబ్బందులు పడుతున్నా కూటమి ప్రభుత్వం కూడా పట్టించుకోవడం లేదదన్నారు. హెబ్బటం నుంచి ఆదోని సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు చేపట్టనున్న పాదయాత్రకు తరలి రావాలని పిలుపునిచ్చారు



ప్రజలను కోరుతున్న చిప్పగిరి లక్ష్మీనారాయణ

పూర్వ విద్యార్థుల సంఘం

వెల్దుర్తి టౌన్, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని జడ్పీహెచ్‌ఎస్ పూర్వ విద్యార్థుల సేవా సంఘం సభ్యులను ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడు వావిలాల కృష్ణమూర్తి మాట్లాడుతూ పాఠశాల 1960లో ఏర్పాటైందని, అప్పటి నుంచి ప్రతి సంవత్సరం చదువు పూర్తయిన వచ్చే విద్యార్థులందరూ సంఘంలో చేరవచ్చని అన్నారు. 15 సంవత్సరాలుగా కార్యక్రమా లను నిర్వహిస్తున్నామన్నారు. జనవరి 5వ తేదీన పాత విద్యార్థుల సమ్మేళనాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రెసింట్‌గా ఆగస్టీన్, వైస్ ప్రెసిడెంటుగా ఖాజాబేగ్, కాంతారెడ్డి, సెక్రటరీగా వెంకట్రామిరెడ్డి, జాయింట్ సెక్రటరీగా లక్ష్మణస్వామి, తాజ్‌బాబా, ట్రెజరర్‌గా పెద్ద ఖాజాబేగ్‌ను ఎన్నుకున్నారు. ఉత్తమ ఉపాధ్యాయుడు ఖాజాబేగ్‌ను, విశ్రాంత హెచ్‌ఎంలు శంకరయ్య, మోహన్‌రెడ్డి, కృష్ణకుమార్‌ను సన్మానించారు. రవిశంకర్, లక్ష్మణస్వామి, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణానికి సర్వే



సర్వే చేస్తున్న సిబ్బంది

పత్తికొండ, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని ప్రధాన రహదారి తేరుబజార్‌లో సీసీ రోడ్డు నిర్మాణానికి ఇంజనీరింగ్ సిబ్బంది ఆదివారం సర్వే నిర్వహించారు. బ్రిటీష్ హయాంలో బీటీ రోడ్డు ఉండేది. అనంతరం శిథిలమై మట్టి రోడ్డుగా మారింది. రహదారి దుస్థితిని పట్టణ వాసులు ఎమ్మెల్యే శ్యాంబాబు దృష్టి తీసుకెళ్లడంతో సీసీ రోడ్డును మంజూరు చేశారు. సోమవారం నుంచి పనులు మొదలు పెడతామని కాంట్రాక్టర్ దశరథరామిరెడ్డి తెలిపారు.

స్కీం వర్కర్ల నిరసనను జయప్రదం చేయండి

ఆస్పరి, జనవరి 5 (ఆంధ్రజ్యోతి) : వేతనాలు పెంచాలని కోరుతూ జనవరి 7న కలెక్టరేట్ వద్ద స్కీం వర్కర్ల నిరసనను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ కార్యదర్శి కృష్ణమూర్తి పిలుపునిచ్చారు. ఆదివారం మాట్లాడుతూ అంగన్‌వాడీ, ఆశా, మధ్యాహ్న భోజన కార్మికులకు వేతనాలు పెంచే విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందన్నారు. సుప్రీంకోర్టు ఆదేశాలు మేరకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, పదవీ విరమణ అనంతరం పెన్షన్ సౌకర్యం కల్పించాలన్నారు. చంద్రశేఖర్, బ్రహ్మయ్య, బడే సబ్, మల్లీ, రామయ్య, మహానంది పాల్గొన్నారు.

విద్యార్థులకు నోటు పుస్తకాల పంపిణీ

హొళగుంద, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): సీజనల్ హాస్టల్ విద్యార్థులకు ఉషోదయ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఎస్ఐ బాల నరసింహులు చేతుల మీదుగా నోటు పుస్తకాలను పంపిణీ చేసినట్లు చిన్నహ్యాట నాగరాజు తెలిపారు. జర్నలిస్ట్ చలపతి పాల్గొన్నారు.



పుస్తకాలు అందిస్తున్న ఎస్ఐ బాల నరసింహులు

ముగిసిన రేషన్ డీలర్ల రాత పరీక్ష

ఆదోని, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): డివిజన్ పరిధిలోని ఖాళీగా ఉన్న రేషన్ డీలర్ల భర్తీకి రాత పరీక్ష ఆదివారం ముగిసింది. ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో నిర్వహించిన పరీక్షను సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ పరిశీలించారు. మొత్తం 78 దుకాణాలకు గాను 512 దరఖాస్తులు వచ్చాయని, 412 దరఖాస్తులు ఆమోదించగా.. 40 దరఖాస్తులు తిరస్కరణకు గురయ్యాయని అన్నారు. పరీక్షలకు 458 మంది హాజరయ్యారని 1:5 నిష్పత్తిలో సోమవారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన వారికి ఇంటర్వ్యూలు ఉంటాయని తెలిపారు.



డీలర్ల పరీక్షను పరిశీలిస్తున్న సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్

నిర్లక్ష్యం చేయవద్దు

మద్దికెర, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయులు విధులను నిర్లక్ష్యం చేయవద్దని ఎంఈవో రంగస్వామి సూచించారు. ఆదివారం ఎస్టీయూ క్యాలెండర్‌ను విడుదల చేసి డైరీని పంపిణీ చేశారు. ఆంజనేయులు, చంద్రశేఖర్, శీనప్ప, విజయరాజు, గౌస్, రామాంజనేయులు, మధు ఉన్నారు.

అభివృద్ధే టీడీపీ ధ్యేయం



సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న నాయకులు

మద్దికెర, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): అభివృద్ధే టీడీపీ ధ్యేయమని ఆ పార్టీ కార్యదర్శి గూడూరు ధనుంజ యుడు అన్నారు. ఆదివారం బస్టాండు నుంచి ఎడవలికి రూ.15లక్షల ఎమ్మెల్యే నిధులతో నిర్మించనున్న సీసీ రోడ్ల పనులకు భూమి పూజ చేశారు. టీడీపీ అధికారంలోకి వచ్చాక పల్లెలకు మహర్దశ వచ్చిందని తెలిపారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో ఒక్క సీసీ రోడ్డు కూడా వేయలేక పోయారని విమర్శించారు. చంద్రబాబు అధికారంలోకి వచ్చిన ఏడు నెల్లోనే రూ.2కోట్ల అభివృద్ధి పనులు చేశారన్నారు. ఎంపీటీసీ కాల్వ రామకృష్ణ ఉన్నారు.

ఘనంగా సుంకప్ప తాత ఉరుసు



దర్గాలో పూజలు చేస్తున్న పీఠాధిపతి ఖాజా హుశేన్

మంత్రాలయం, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): మంత్రాలయంలో వెలసిన సుంకప్పతాత ఉరుసు ఘనంగా నిర్వహించారు. ఆదివారం సుంకప్పతాత దర్గా పీఠాధిపతి ఖాజాహుశేన్, అన్వర్, కునాల్, గన్నే సాగు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. ప్రజలు దర్గాను దర్శించుకుని పూలు,పండ్లు, పట్టువస్త్రాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ప్రముఖ గాయకులు రచ్చుమర్రి నరసింహులు, వీరేష్ ఆధ్వర్యంలో భజన కార్యక్రమం ఆకట్టుకుంది. ఆంధ్ర, కర్ణాటక నుంచి సైతం వేలాది మంది భక్తులు తరలించి సుంకప్పతాతను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మంత్రాలయం సీఐ రామాంజులు, ఎస్ఐ పరమేస్ నాయక్ బందోబస్తు నిర్వహించారు.

గుడిసెలో అగ్ని ప్రమాదం

రూ.10 లక్షల ఆస్తి నష్టం



దగ్ధమైన ఇల్లు, స్వీట్లు

ఎమ్మిగనూరు టౌన్, జనవరి 5(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని సున్నం బట్టి వీధిలో అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు.. ఆదివారం తెల్లవారుజామున గుడిసెలో మంటలు చేలరేగి కాలిపోతుండడంతో చుట్టు పక్కల వారు గమనించి కేకలు వేశారు. కొందరు ఫైర్‌స్టేషన్‌కు ఫోన్ చేయగా ఫైర్‌స్టేషన్ సిబ్బంది హుటాహుటిన వచ్చి మంటలను అదుపులోకి తెచ్చారు. బాధితుడు హాజీ మలాంగ్ బాబా మాట్లాడుతూ స్వీట్ల దుకాణంతో జీవనం సాగిస్తున్నట్లు తెలిపారు. ప్రతి సంవత్సరం ఎమ్మిగనూరు జాతరలో స్వీట్ల దుకాణం ఏర్పాటు చేసుకునేందుకు సుమారు రూ. 10లక్షలు విలువ గల స్వీట్లు తయారు చేసుకొని గుడిసెలో భద్రపరిచినట్లు వాపోయారు. ప్రమాదవశాత్తు గుడిసె దగ్ధం కావడంతో తయారు చేసుకున్న స్వీట్లు, సరుకు, నూనె ఇతర సామగ్రి కాలి బూడిద అయిందని విలపించాడు.

టీడీపీలో చేరిక



టీడీపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న టీడీపీ రాష్ట్ర రైతు సంఘం అధికార ప్రతినిధి రమాకాంత్ రెడ్డి

పెద్దకడుబూరు, జనవరి 5(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని దొడ్డిమేకల గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు టీడీపీలో చేరారు. ఆదివారం మండల నాయకులు మల్లికార్జున, దొడ్డిమేకల నరసింహారెడ్డి ఆధ్వర్యంలో వైసీపీ నాయకులు బీఎం ఉరుకుంద, బెస్త ఈరన్న, బెస్త రామలింగ, ఈడిగ వీరేష్, ముల్లా బాషకు టీడీపీ రాష్ట్ర రైతు సంఘం అధికార ప్రతినిధి రమాకాంత్ రెడ్డి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు చేస్తున్న అభివృద్ధి, ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలు చూసి ఆకర్షితులై పార్టీలోకి చేరారన్నారు. పార్టీ పటిష్టతకు కష్టపడి పనిచేయాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు మీసేవ ఆంజినేయులు, అయ్యప్ప, ధర్మరాజు, వీరేష్, జయరాం, వీరేష్, ఉరుకుందు, తలారి అంజి, మంగలి రామాంజినేయులు పాల్గొన్నారు.

ఉద్యోగ నోటిఫికేషన్ విడుదల చేయాలి



మాట్లాడుతున్న ఏఐవైఎఫ్ తాలుకా కార్యదర్శి రాజు

మంత్రాలయం, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో పాలకులు మారినా నిరుద్యోగుల తలరాతలు మారడం లేదని ఏఐవైఎఫ్ నియోజకవర్గ అధ్యక్షుడు జాఫర్, రాజు అన్నారు. ఆదివారం మంత్రాలయంలో ఏఐవైఎఫ్ నాయకుల ముఖ్య సమావేశం నిర్వహించారు. ఈనెల 7న నిర్వహించనున్న ఏఐవైఎఫ్ మండల మహాసభలపై చర్చించారు. కూటమి ప్రభుత్వం మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేస్తామని చెప్పి ఆరునెలలు గడుస్తున్నా ఇంతవరకు వేయలేదన్నారు. ఏఐవైఎఫ్ మండల సభలకు యువతీ యువకులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో నరసింహులు, రాజు, జానీ తదితరులు పాల్గొన్నారు.

ఆలయాల్లో పూజలు

గోనెగండ్ల, జనవరి 5(ఆంధ్రజ్యోతి): మండలంలోని చింతాలాముని, ఈశ్వరదేవాలయాలు ఆదివారం భక్తులతో కిటకిటలాడాయి. ధనుర్మాసం ఆదివారం సందర్భంగా ఈశ్వర దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గోనెగండ్లలోని నీలకంఠేశ్వరదేవాలయంలో వీరశైవమఠం పీఠాధిపతి శివయ్యస్వామి మహా రుద్రాభిషేకం నిర్వహించారు. అలాగే వీరశైవులు తమ ఇంటి ఇలవేల్పయిన వీరభద్ర స్వామికి ఉత్సవం నిర్వహించారు. వీరశైవమఠం పీఠాధిపతి శివయ్య స్వామి విగ్రహానికి సుగంధపుష్పాలతో అందంగా అలంకరించారు. ఆకుపూజ, బిల్వార్చన, మహామంగళహారతి, వీరభద్రనామాష్టకం నిర్వహించారు. సాయంత్రం భజన కార్యక్రమం నిర్వహించారు.

అసంపూర్తి నిర్మాణాలు

- మొండి గోడలకే సచివాలయాలు, ఆర్బీకే, ఆరోగ్య కేంద్రాల భవనాలు
- టీడీపీ హయాంలోనైనా పూర్తి చేయాలని వేడుకోలు

పెద్దకడుబూరు, జనవరి 5(ఆంధ్రజ్యోతి): గాంధీజీ కలలు కన్నా గ్రామ స్వరాజ్యం, ప్రజల వద్దకే పాలన అనేలా గత వైసీపి ప్రభుత్వం పంచాయతీల్లో పాలనకు అవసరమయ్యే సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, ఆరోగ్య కేంద్రాల భవనాల నిర్మాణం చేపట్టింది. ఇందుకు గ్రామా సచివాలయ భవనానికి రూ.40 లక్షలు, ఆర్బీకే భవనానికి రూ 21.8లక్షలు, ఆరోగ్య కేంద్రాలకు రూ. 17.50లక్షలు నిధులు కేటాయించింది. అయితే నాలుగేళ్ల క్రితం పనులు ప్రారంభించారు. పనులు నత్తనడకగా సాగాయి. ప్రస్తుతం కొన్ని గ్రామాల్లో సచివాలయాలు, ఆర్బీకే ,ఆరోగ్య కేంద్రాల భవనాల శ్లాబ్, ప్లాస్టింగ్, ఫ్లోరింగ్, ప్లంబింగ్, ఎలక్ట్రికల్ పనులు చేపట్టాల్సి ఉంది. అన్ని ప్రభుత్వా శాఖల సేవలను ఒకచోటే తెచ్చేందుకు 2019లో గ్రామ సచివాలయ వ్యవస్థను తీసుకొచ్చారు. పెద్దకడబూరు మండలంలో 18 గ్రామ సచివాలయాల్లో 6 సచివాలయాలు పూర్తి కాగా మిగతా 12 సచివాలయాల్లో ఆయా దశలలోని ఆగిపోయాయి.



మురవణిలో మొండి గోడలకు పరిమితమైన సచివాలయం



పెద్దకడబూరులో అర్ధాంతరంగా నిలిచిన సచివాలయ భవన నిర్మాణం

రైతు భరోసా కేంద్రాలు 18 అందులో నాలుగు మాత్రమే పూర్తి కాగా మిగితా కేంద్రాలు ఆయా దశల్లో నిలిచిపోయాయి. ఆరోగ్య కేంద్రాలు ఆరు మంజూరు కాగా అందులో నౌలేకల్, కంబళదిన్నే పూర్తి అయ్యాయి. మిగితా నాలుగు కేంద్రాలు ఆయా దశల్లోనే నిలిచిపోయాయి. అప్పటి నుంచి అరకొర సౌకర్యాలలోనే గ్రామ సచివాలయాలు పనిచేశాయి. కూటమి ప్రభుత్వ చొరవ చూపి ఆయా భవనాలను త్వరగా అందుబాటులోకి తెవాలని ప్రజలు కోరుతున్నారు.

త్వరలో అందుబాటులోకి తీసుకవస్తాం

గత ప్రభుత్వంలో కాంట్రాక్టర్లకు పేమెంట్ సక్రమంగా రాలే టదు. అందువల్ల పనులు నిలిచిపోయాయి. అంతలోనే ఎన్నికల నోటిఫికేషన్ వెలువడడంతో కాంట్రాక్టర్లు భవనా లను నిర్మించేందుకు విముఖత చూపారు. దీంతో నిర్మాణాలు నిలిచిపోయాయి. ప్రస్తుత ప్రభుత్వం భవనాలు నిర్మించేందుకు అనుమతి ఇచ్చింది. బిల్లులు కూడా సక్ర మంగా పడతాయి. త్వరలోనే పనులను పూర్తి చేసి అందుకుబాటులోకి తీసుక వస్తాం.

- ఖాదర్‌బాషా, పీఆర్ ఏఈ, పెద్దకడుబూరు

ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

గ్రామాల అభివృద్ధే లక్ష్యం

పీఆర్ ఏఈ నరసింహులు



నందవరం, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): మండలం లోని అన్నిగ్రామాలను అభివృద్ధి చేయడమే లక్ష్యమని పంచాయతీరాజ్ ఏఈ నరసింహులు అన్నారు. పంచాయతీరాజ్‌శాఖకు ప్రభుత్వం మంజురు చేసిన రూ.మూడు కోట్ల నిధులతో ప్రతి గ్రామంలో సీసీ రోడ్లు, డ్రైనేజీలు, కల్వర్టులు నిర్మిస్తున్నామన్నారు. ఆదివారం ఏఈ ఆంధ్రజ్యోతితో మాట్లాడారు.

ప్రశ్న: మండలానికి ఎన్ని నిధులు వచ్చాయి?

జవాబు: మండలానికి రూ.3కోట్ల నిధులు మంజూరయ్యాయి. మొదటి విడత కింద రూ. 2 కోట్లు మంజూరయ్యాయి. గ్రామాలవారిగా నిధులను విభజించి సీసీ, రోడ్లు, డ్రైనేజీల పనులు పూర్తి చేశాం.

ప్రశ్న: రెండో విడతలో ఎన్ని నిధులు మంజూరు అయ్యాయి?

జవాబు: రెండవ విడత కింద రూ. కోటి మంజూరు అయింది. ప్రస్తుతం రూ. 30లక్షలతో నాగలదిన్నెలో, రాయచోటిలో రూ. 18 లక్షలు, మాచాపురంలో రూ. 10 లక్షలతో పనులు మొదలు పెట్టాం. మిగతా పొంకల దిన్నెలో రూ. 15లక్షలు, ముగతిలో రూ. 10లతో పనులు చేపడతాం.

ప్రశ్న: కల్వర్టల దగ్గర ఎలాంటి చర్యలు తీసుకుంటారు?

జవాబు: కల్వర్టుల దగ్గర లింకు రోడ్డు దాటేందుకు కాంక్రిట్ పనులతో పాటు ప్రజలకు ఇబ్బందిలేకుండా రోడ్డు వేస్తాం.

వాహనదారులను భయపెడుతున్న పొగ మంచు





తెల్లవారు జామున కమ్ముకున్న మంచులో వెళ్తున్న వాహనాలు

గోనెగండ్ల, జనవరి 5(ఆంధ్రజ్యోతి): కొన్ని రోజులుగా తెల్లవారుజామున, ఉదయం, సాయంత్రం, గతంలో ఎన్నడు లేనంతగా పొగమంచు(ముసురు) కమ్ముకుంటూ వాహనదారులను భయపెడుతుంది. ఎమ్మిగనూరు, అలూరు, ఆదోని, కోడుమూరు, కర్నూలు పరిసరాలలో తెల్లవారుజామున మంచు కురుస్తోంది. ముందు వచ్చే వాహనం సరిగా కనిపించడం లేదు. 15 రోజుల క్రితం గాజులదిన్నె ప్రాజెక్టు క్రాస్‌రోడ్డు దగ్గర జరిగిన ప్రమాదంలో వ్యక్తి మృతి చెందాడు. అలాగే గత పదిరోజుల క్రితం గాజులదిన్నె దగ్గర ముసురు కారణంగా ముందు వెలుతున్న కారును వెనుక వస్తున్న కారు ఢీకొన్న ప్రమాదంలో నలుగురికి గాయాలయ్యాయి. ఇలాంటి సంఘటన రోజూ జరుగుతునే ఉన్నాయి.

అర్ధరాత్రి ప్రయాణాలు మానుకోవడం మంచిది

అర్ధరాత్రి దాటిన తరువాత కాని, ఉదయం ఆరున్నర లోపు చేసే ప్రయాణాలు వాయిదా వేసుకోవడం ఎంతో ఉత్తమమని రోడ్డు రవాణా శాఖ అధికారులు తెలుపుతున్నారు. ఈ సమయంలో డ్రైవర్లకు నిద్ర ఎంతో అవసరం, తప్పని పరిస్థితులైతే నిబంధనలు పాటిస్తూ ప్రయాణం సాగించాలని సూచిస్తున్నారు.

వాహనదారులకు లైసెన్స్ తప్పనిసరి

సీఐ గంగాధర్



వాహనాలను తనిఖీ చేస్తున్న సీఐ గంగాధర్

గోనెగండ్ల, జవనరి 5(ఆంధ్రజ్యోతి): వాహనదారులు తప్పనిసరిగా లైసెన్స్ పొంది ఉండాలని సీఐ గంగాధర్ సూచించారు. ఆదివారం సాయంత్రం గాజులదిన్నె ప్రాజెక్ట్ క్రాస్‌రోడ్డు దగ్గర వాహనతనిఖీ చేపట్టారు. వాహనదారుల దగ్గరు ఏప ధృవీకరణ పత్రాలు ఉన్నాయి? ఆర్‌సీ, డ్రైవింగ్ లైసెన్స్ ఉన్నాయా లేదా అని పరిశీలించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ కెపాసిటికి మించి ఆటోల్లో ఎక్కించుకోరాదన్నారు. వాహనదారుడు తప్పక డ్రైవింగ్ లైసెన్స్ పొంది ఉండాలని సూచించారు. అనంతరం ప్రయాణికులకు తగు సూచనలు చేశారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ముగతి ఈద్గా రహదారికి మరమ్మతులు



ఎర్రమట్టి రోడ్డును పరిశీలిస్తున్న సర్పంచ్

నందవరం, జనవరి 5(ఆంధ్రజ్యోతి): మండలంలోని ముగతి గ్రామంలో ఈద్గా రహదారి మరమ్మతు పనులకు సర్పంచ్ విరుపాక్షిరెడ్డి ఆదివారం శ్రీకారం చుట్టారు. ఈద్గా రోడ్డులో వెళ్లాలంటే ముస్లింలు, రైతులు ఇబ్బంది పడేవారు. దాంతో ముస్లింలు సమస్యను సర్పంచ్ దృష్టికి తీసుకెళ్లడంతో పంచాయతీ నిధులతో ఎర్రమట్టి రోడ్డును వేయించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ గణపతి, వార్డు మెంబర్లు దౌలత్, బజారప్ప, నాగేష్,బుజ్జి, బాబయ్య, ఉసేనిపీరా, బాగర్‌ఆలీ, బందేనవాజ్, గిర్నిచాంద్ పాల్గొన్నారు.

ఎల్‌ఈడీ బల్బుల ఏర్పాటు

గోనెగండ్ల, జనవరి 5(ఆంధ్రజ్యోతి): రెండు రోజులుగా గంజహళ్లి గ్రామంలో విద్యుత్ స్తంభాలకు ఎల్‌ఈడీ బల్బులు ఏర్పాటు చేస్తున్నట్లు గ్రామ కార్యదర్శి వెంకటేశ్వర్లు తెలిపారు. ఆయన మాట్లాడుతూ గ్రామంలో కొన్ని మాసాలుగా విద్యుత్ స్తంభాలకు దీపాలు లేకపోవడంతో రాత్రి పూట చీకటిగా ఉండేది. ప్రభుత్వం ఎల్‌ఈడీ బల్బులు మంజూరు చేయడంతో అన్ని స్తంభాలకు బల్బులు ఏర్పాటు చేశామన్నారు.

ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలి: డీటీఎఫ్

ఎమ్మిగనూరు, జనవరి 5(ఆంధ్రజ్యోతి): దీర్ఘకాలికంగా ఉన్న విద్యారంగ, ఉపాధ్యాయ సమస్యలను వెంటనే పరిష్కరించాలని డీటీఎఫ్ రాష్ట్ర నాయకులు కరె కృష్ణ, గోట్ల చంద్రశేఖర్, జిల్లా అధ్యక్షుడు వెంకటరాముడు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక డీటీఎఫ్ కార్యాలయంలో ఈనెల 11న విజయవాడలో తలపెట్టిన ధర్నా కరపత్రాలను నాయకులు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం విడుదల చేసిన జీఓ 117ను వెంటనే రద్దుచేయాలని, అన్ని సంఘాలను చర్చలకు పిలవాలని కోరారు. నూతన పీఆర్సీ కమిటీని ఏర్పాటు చేసి 30శాతం మధ్యంతర భృతిని చెల్లించాలన్నారు. పదోన్నతులు చేపట్టాలని, జీతాలు వెంటనే చెల్లించాలన్నారు. పెండింగ్‌లో ఉన్న రెండు విడతల కరువు భత్యాన్ని చెల్లించాలని కోరారు. ఉపాధ్యాయులపై యాప్‌ల భారాన్ని తగ్గించాలన్నారు. విజయవాడలో జరిగే ధర్నాకు ఉపాధ్యాయులు పెద్దఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు ఈశ్వర్ రెడ్డి, జగదీష్, రవీంద్ర, వీరేష్, వెంకటాచలం, సోమశేఖర్, జయా నంద్‌లు పాల్గొన్నారు.



కరపత్రాలు విడుదల చేస్తున్న డీటీఎఫ్ నాయకులు

సంఘం అభివృద్ధికి కృషి చేయాలి: పాస్టర్



సంఘ సభ్యులను సన్మానిస్తున్న క్రైస్తవులు

మంత్రాలయం, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): క్రైస్తవ సంఘం అభివృద్ధికి కృషి చేయాలని సీఎస్ఐ పాస్టర్ రెవ.జాన్‌వెస్లీ అన్నారు. ఆదివారం సీఎస్ఐ చర్చిలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కొత్త కమిటీ సెక్రటరీగా భూపతి, సభ్యులుగా తిమోతి, నతానుయేలు, మేకల తిమోతి, పాల్‌రాజు, జగదీష్, వినోద్ కుమార్ ఎన్నికయ్యారు. పాతకమిటీ సభ్యులు సురేష్, జయరాజు, పౌలు, ఇసాక్, హనోకు, అశోక్, జగన్నాథ్‌ను సన్మానించారు. కార్యక్రమంలో బాబు, నరసింహులు, సాంసోన్, దేవ్‌పాల్, సామేలు, ఇజ్రాయేలు, దావీదు, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ చార్జీలను తగ్గించాలి

కర్నూలు న్యూసిటీ, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): విద్యుత్ చార్జీలను వెంటనే తగ్గించాలని ప్రజాస్వామ్య సంఘాల ఐక్య వేదిక కన్వీనర్ బస్తిపాడు రామక్రిష్ణారెడ్డి డిమాండ్ చేశారు. సీపీఐ నగర సమితి అధ్వర్యంలో ధర్నా చౌక్ వద్ద నిర్వహిస్తున్న నిరాహరదీక్షలు ఆదివారం మూడో రోజుకు చేరాయి. ఆయన మాట్లా డుతూ విద్యుత్ చార్జీలను తగ్గిస్తామని కూటమి ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందని విమర్శించారు.

ముమ్మరంగా రహదారి మరమ్మతులు

- దైవందిన్నె నుంచి ఎమ్మిగనూరు వరకు ప్యాచీల పనులు
- హర్షం వ్యక్తం చేస్తున్న గ్రామీణులు



కలుగొట్ల, కె.తిమ్మాపురం గ్రామాల మధ్య రోడ్లకు ప్యాచీ పనులు జరుగుతున్న దృశ్యం

ఎమ్మిగనూరు, జనవరి 5(ఆంధ్రజ్యోతి): ఎమ్మిగనూరు మండల పరిధిలోని కలుగొట్ల మీదుగా దైవందిన్నె వరకు రహదారి మరమ్మతుల పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. గత వైసీపీ ప్రభుత్వంలో రహదారుల అభివృద్ధి గురించి పట్టించుకోక పోవటంతో ఆర్‌అండ్‌బీ రహదారులు పాడైపోయి అడుగుకో గుంత అన్న చందంగా మారిపోయాయి. దీంతో గ్రామాల నుంచి పట్టణానికి, పట్టణం నుంచి గ్రామాలకు రాకపోకలు సాగించేందుకు అపసోపానాలు పడాల్సి వచ్చేది. కొన్ని సందర్భాల్లో గుంతల్లో పడి ప్రమాదాలు చోటుచేసుకొని వాహనదారులు ప్రమాదాలకు గురైన సంఘటనలు చోటు చేసుకున్నాయి. ఇక వర్షాకాలంలో అయితే ఎక్కడ గుంత ఉందో.. ఎక్కడ రోడ్డు బాగుందో తెలియని పరిస్థితి. ఏ మాత్రం ఏమరపాటుగా వెళ్లినా గుంతల్లోకి పడాల్సి వచ్చేది. దాదాపు ఐదేళ్ల పాటు రహదార్లుకు మరమ్మతులు లేకపోవటంతో ఎమ్మిగనూరు - గూడూరు రహదారి అధ్వానంగా మారింది. అయితే ఆరునెలల క్రితం అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం రహదారుల మరమ్మతులకు వెంటనే చర్యలు తీసుకుంది. తాత్కాలికంగా రహదారుల్లో పడ్డ గుంతలు పూడ్చేందుకు నిధులు మంజూరు చేసింది. ఇందులో భాగంగానే ఎమ్మిగనూరు - గూడూరు రహదారిలో దైవందిన్నె వరకు ఆర్‌అండ్‌బీ అధికారులు ప్యాచివర్క్ పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. పనులు వేగంగా సాగుతుండటంతో త్వరలో పూర్తిఅయ్యే అవకాశం ఉంది. కాగా రహదారి మరమ్మతులకు ప్రభుత్వం చర్యలు తీసుకొని గుంతలు పూడ్చే కార్యక్రమన్ని చేపట్టడంతో ఆయాగ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. టీడీపీ ప్రభుత్వంలోనే రహదారుల అభివృద్ధి అంటున్నారు.

● రోడ్ల మరమ్మతులకు చర్యలు తీసుకోవడం హర్షం

రోడ్ల మరమ్మతులకు చర్యలు తీసుకోవటం హర్షణీయం. గతంలో రోడ్లలో మోకాలిలోతు గుంతలు పడి రాకపోకలు సాగించేందుకు ఇబ్బందిగా ఉండేది. మా గ్రామం నుంచి పక్క గ్రామానికి వెళ్లాలంటే ఎన్ని గుంతలు దాటుకుంటూ పోవాలో తెలియని పరిస్థితి. అంతేగాక మోటారు సైకిళ్లపై వెళ్లే వాళ్లు చాలాసార్లు ప్రమాదాల బారిన పడ్డారు. అధ్వానంగా మారిన రోడ్ల మరమ్మతులకు సీఎం చంద్రబాబు, ఎమ్మెల్యే జయనాగేశ్వరరెడ్డి చర్యలు తీసుకోవచ్చిం, సంతోషించ దగ్గ విషయం. రోడ్లు వేయాలంటే ఒక్క టీడీపీ ప్రభుత్వంతోనే సాధ్యం.

- రామలింగప్ప, టీడీపీ నాయకులు, కలుగొట్ల



కలుగొట్లలో రహదారికి వేసిన ప్యాచీలు